# మార్కెట్‌లో మాఫియా




2లో




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 18 నవంబర్ 2025 16 పేజీలు

# టీచర్ భర్త ఫైనాన్సెన్స్ దందా

- హన్మకొండ రెడ్డి కాలనీలో రోజువారి చిట్టీలు, ఫైనాన్స్
- అధిక వడ్డీ (సిడి)లతో నడ్డి విరుస్తున్న అతగాడు
- సిటీకి బ్రతకడానికి వచ్చిన రూరల్ కుటుంబాలే టార్గెట్
- ఒక రోజు లేట్ అయితే పది రూపాయలు మిత్తి
- రాత్రి 12 గంటలు వరకు పోన్ లో పైసలు కోసం టార్చర్

2లో

వరంగల్ క్రైం ప్రభాతవార్త హనుమకొండ నగరం రెడ్డి కాలనీలో ఓ ప్రభుత్వ ఉద్యోగి భర్త రోజువారి చిట్టీలు ఫైనాన్స్ వ్యాపారంతో అమాయక కుటుంబాల నడ్డి విరుస్తున్నట్లు సమాచారం. సమాజ అభివృద్ధి కోసం, వ్యక్తుల అభ్యున్నతి కోసం విద్యా బుద్ధులు నేర్పే ప్రభుత్వ టీచర్ కుటుంబంలో ఉన్నటువంటి వ్యక్తి మంచి నడవడికతో కూడిన లక్షణాలను కల్గి ఆదార్శంగా నిలువాల్సింది పోయి గిరి గిరి దందాలతో అధిక వడ్డి వ్యాపారం తో అరాచకాలు సృష్టిస్తుంటే చూసేవారు ముక్కున వేలేసుకుం టున్నారు.

## పిల్లలను ఆరోగ్యంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సీతక్క



పౌష్టికాహార లోపం లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యం

అంగన్వాడి కేంద్రాలపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహణ

కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు.

ప్రీస్కూల్ చిన్నారులకు 100 మి.లీ పాలు పంపిణీ

2లో

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా సోమవారం ప్రీస్కూల్ చిన్నారులకు ప్రతీరోజు 100 మి.లీ పాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పీవో చిత్రమిశ్ర, అదనపు కలెక్టర్ మహేందర్ జిలతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు.

## జీజీహెచ్‌లో ఎక్స్‌పైరీ మందుల

# పంపిణీ..?




పెద్ద ఆస్పత్రిలో రోగులకు మ్యానుఫ్యాక్చర్, ఎక్స్‌పైరీ డేట్ లేని మందుల పంపిణీ

సిబ్బంది నిర్వాకంతో రోగులకు ఇబ్బందులు

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, నవంబరు 17ః జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లో ప్రజలకు అందే సేవలు రోజురోజుకు అధ్వానంగా మారుతున్నాయి. మొదటి నుంచి ఆస్పత్రిలో ఉన్న పారిశుద్ధ్య లేమి, సిబ్బంది సమయాపాలనలేమి సమస్యలకు తోడు ఇప్పుడు సిబ్బంది నిర్లక్ష్యంకు పరకాష్టకు చేరింది. జీజీహెచ్‌లో ప్రతిరోజు 400నుంచి 500 వరకు రోగులు ఓపీ పరీక్షలకు వస్తుంటారు. సోమవారం అయితే ఓపీకి వచ్చే వారి సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. వైద్యపరీక్షల అనంతరం వైద్యులు సూచించిన మందులు తీసుకునేందుకు రోగులు ఫార్మాసీ వద్ద మందులు తీసుకుంటారు.

2లో

# మార్కెట్‌లో మాఫియా

## లక్ష్మీపురం కూరగాయల మార్కెట్లో మాయాజాలం

## టెండర్ల పేరుతో దోచుకుంటున్న వర్తక సంఘం

## వేలం పేరుతో నష్టపోనున్న రైతులు, సామాన్య ప్రజలు

## ఒక్క రోజు వేలం ఐదులక్షలు అని ప్రచారం

## కలెక్టర్ ఆదేశాలు పక్కన పెట్టిన వర్తక సంఘం

**వరంగల్ సిటీ నవంబర్ 17 ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో అతిపెద్ద కూరగాయల మార్కెట్‌గా పేరొందిన లక్ష్మీపురం కూరగాయల మార్కెట్లో వింత పోకడలు చోటు చేసుకుంటున్నాయి. సామాజిక కార్యక్రమాల కోసం వేలంపాట పేరుతో లక్షలు కాజేసే ప్రణాళికను మార్కెట్లో ఓ మాఫియా ముఠా శ్రీకారం చుట్టింది. మార్కెట్లో పనిచేస్తుండగా చనిపోయిన వారికి ఆర్థిక సహాయం పేరుతో మార్కెట్ నియమాలకు విరుద్ధంగా వర్తక సంఘం పావులు కదిపింది. మార్కెట్లో చిరు వ్యాపారాల ద్వారా తెలిసిన వివరాల ప్రకారం వర్తక సంఘం పేరుతో కొందరు వ్యక్తులు వేలంపాటకు తెర లేపారని చెబుతున్నారు. ఈ కారణంగా వచ్చిన డబ్బులను మార్కెట్లో కాలం చేసిన వారికి ఆర్థిక సహాయం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తామంటూ ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి కార్యక్రమాల ద్వారా సుమారు కోటికి పైనే వసూలు చేశారని చెబుతున్నారు. ఆ డబ్బులు ఎవరికి ఇచ్చారు ఎప్పుడు ఇచ్చారు ఇప్పటికీ ఎవరికి పూర్తి సమాచారం లేదంటున్నారు. మార్కెట్ బైలా ప్రకారం ఇలాంటి



వేలం పాటలు నిషేధమని అయినను రాజకీయ నాయకుల అండదండలతో కొందరు వ్యక్తులు ఇలాంటి ప్రయత్నాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ఆదేశాలను సైతం పక్కనపెట్టి ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాగే వేలం పాటలు కొనసాగిస్తే మార్కెట్ కు కూరగాయలు తీసుకొచ్చిన రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని ఆవేదన చెందుతున్నారు. చిరు వ్యాపారాలు చేసేవారికి సైతం ఎక్కువ ధర పెట్టి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడతాయని చెబుతున్నారు. రైతుల దగ్గర తక్కువ ధరకు కొనుగోలు చేసి చిరువ్యాపారులకు విక్రయించి వేలాన్ని దక్కించుకున్న మాఫియా కోట్లల్లో లాభం పొందుతారని అంటున్నారు. ఇలాంటి వేలానికి పాల్పడిన వ్యక్తులపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వేడుకుంటున్నారు. మార్కెట్ కార్యదర్శి మల్లేశంకూరగాయల మార్కెట్ కార్యదర్శి మల్లేశంను వివరణ కోరగా వేలంపాట అధికారికంగా కాదని సంబంధిత అధికారులకు సమాచారం లేదని తెలిపారు. ఇలాంటి సంఘటనలపై పాల్పడిన వర్తక సంఘం సభ్యులపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని సంబంధిత వ్యక్తులపై నోటీసులు జారీ చేస్తామని ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు.

# జీజీహెచ్‌లో ఎక్స్‌పైరీ మందుల పంపిణీ..?

## పెద్ద ఆస్పత్రిలో రోగులకు మ్యానుఫ్యాక్చర్, ఎక్స్ పైరీ డేట్ లేని మందుల పంపిణీ

## సిబ్బంది నిర్వాకంతో రోగులకు ఇబ్బందులు

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, నవంబరు 17ః** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లో ప్రజలకు అందే సేవలు రోజురోజుకు అధ్వానంగా మారుతున్నాయి. మొదటి నుంచి ఆస్పత్రిలో ఉన్న పారిశుధ్య లేమి, సిబ్బంది సమయాపాలనలేమి సమస్యలకు తోడు ఇప్పుడు సిబ్బంది నిర్లక్ష్యంకు పరకాష్టకు చేరింది. జీజీహెచ్‌లో ప్రతిరోజు 400నుంచి 500 వరకు రోగులు ఓపీ పరీక్షలకు వస్తుంటారు. సోమవారం అయితే ఓపీకి వచ్చే వారి సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. వైద్యపరీక్షల అనంతరం వైద్యులు సూచించిన మందులు తీసుకునేందుకు రోగులు ఫార్మాసీ వద్ద మందులు తీసుకుంటారు. డాక్టర్ సూచించిన మందులు ఇవ్వడంలో ఫార్మాసిస్టులు చాలా జాగ్రత్తగా ఉండాల్సి ఉంది. కానీ ఫార్మాసిస్టులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా రోగులకు మందులు అప్పజెప్పి చేతులు దూలుపకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. సోమవారం జీజీహెచ్‌లో "జెన్టమైసిన్ఎయె" అనే కంటిలో వేసుకునే డ్రాప్స్ తీసుకున్న ఓ రోగికి ఫార్మాసిస్టులు ఇచ్చిన డ్రాప్స్ చూసి కంగుతిన్నాడు. జెన్టమైసిన్ఎయె డ్రాప్స్‌పై ఎటువంటి మ్యానుఫ్యాక్చర్, ఎక్స్ పైరీ డేట్ లేకుండా ఉండటంతో మరోటి ఇవ్వాలని కోరిన ఫార్మాసిస్టులు పట్టించుకోలేదని సమాచారం. సిబ్బంది ఉద్దేశ పూర్వకంగానే ఎక్స్ పైరీ మందులను రోగులకు అంటాగడుతున్నారా...... లేక చూడకుండా మ్యానుఫ్యాక్చర్, ఎక్స్ పైరీ డేట్ లేకుండా ఉన్న మందులను రోగులకు ఇస్తున్నారనే ప్రశ్నర్థకంగా మారింది. అలాంటి అప్పుడు మందులను చూసుకొని రోగులకు ఇవ్వాల్సిన బాధ్యత సిబ్బందిదే. మరోవైపు ఆస్పత్రిలో రోగులకు ఇచ్చే మందుల్లో మొదటి నుంచి సిబ్బంది నిర్లక్ష్యం ఉందనే విమర్శలున్నాయి. ప్రభుత్వం రోగులకు ఉచితంగా అందిస్తున్న మందులు నాణ్యతతో వారికి చేరవేయాల్సిన బాధ్యత సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ఇంచార్జితో పాటు జిల్లా డ్రగ్స్ ఇన్స్ స్పెక్టర్‌పై ఉంటుంది. రోగులకు అందిస్తున్న మెడిసిన్‌ను అప్పుడప్పుడు చెక్‌చేయాల్సిన కర్తవ్యం డ్రగ్స్ ఇన్స్ స్పెక్టర్‌దే. కానీ జిల్లా డ్రగ్స్ ఇన్స్ స్పెక్టర్ అలాంటిదేమి చేయడంలేదనే ఆరోపణలున్నాయి. మ్యానుఫ్యాక్చర్, ఎక్స్ పైరీ డేట్ లేని మందుల పంపిణీలో చర్యలు తీసుకోవాల్సిన డ్రగ్స్ ఇన్స్ స్పెక్టర్ ఆస్పత్రివైపే కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జీజీహెచ్ ఘటనపై జిల్లా డ్రగ్స్ ఇన్స్ స్పెక్టర్‌ను ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు.




# పిల్లలను ఆరోగ్యంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి

పిల్లలకు అందించే ప్రతి ఆహారాన్ని అంగన్వాడీ టీచర్లు ప్రతిరోజు పరిశీలించాలని, అనారోగ్యానికి గురి చేసే వస్తువులు వచ్చిన పక్షంలో వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయడానికి ఇప్పటికే పలు నిర్ణయాలు తీసుకున్నారని, ప్రతి టీచర్ కు చీరలు పంపిణీ చేయడంతో పాటు వేతనాలను పెంచడం జరిగిందని అన్నారు. సొంత పిల్లల్లాగానే అంగన్వాడి పిల్లలను చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని సైతం అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని తెలిపారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలకు దీటుగా సెంటర్లను బలోపేతం చేస్తున్నామని, ప్రతి సెంటర్ నిర్వాహకులు పిల్లల తల్లిదండ్రులతో నిత్యం సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు అనుకోకుండా మృతి చెందిన పక్షంలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం జీవో జారీ చేస్తుందని, సెంటర్లకు చెడ్డ పేరు రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చడానికి కృషి చేస్తానని, అంగన్వాడి సెంటర్ లపై అంగన్వాడి సెంటర్ లపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అంగన్వాడీ టీచర్లు క్రియాశీల పాత్ర వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన కార్యక్రమాన్ని ములుగు జిల్లా నుండి ప్రారంభించడం సంతోషకరంగా ఉందని, జిల్లాలోని ప్రతి సెంటర్లో పిల్లలకు సరిపోను ఆట వస్తువులు, పౌష్టిక ఆహారం అందించడానికి చర్యలు తీసుకుంటమని వివరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి ప్రతి ఒక్కరూ చోరువ చూపాలని అన్నారు. వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లు ఆవిష్కరించి మంత్రి సీతక్క మాట్లాడుతూ తల్లితండ్రులను ఎవరైతే పిల్లలు నిరక్ష ్యంల్ల చేస్తారో వారి నుండి ఆస్తులను జప్తు చేసి తల్లితండ్రుల మీద మార్పిడి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ మరియు బాలి వివాహాలపై ఏర్పాటుచేసిన పోస్టర్లు మంత్రి ఆవిష్కరించారు. ఈ విషయంలో సిడిపిఓ లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు ఎంత కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాల పంపిణీని ప్రారంభించి ప్రీస్కూల్ చిన్నారులకు ఉచిత 100 మీ.లీ లీటర్ల పాలను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డిడబ్ల్యూఓ తుల రవి, సిడిపిఓ శిరీష, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.






# కార్తీకం.. భక్తి పారవశ్యం

## ఆలయాలకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు

## కార్తీక దీపాలతో కళకళలాడిన ఆలయాలు

**పరకాల నవంబర్ 17( ప్రభాత వార్త) :** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో పరకాల డివిజన్ వ్యాప్తంగా ఆలయాలు కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకున్న భక్తులు దీపాలు వెలిగించడంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం తెల్లవారుజాము నుంచే శివాలయాలన్నీ భక్తుల రాకతోకిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే అభి షేకాలు మొదలయ్యాయి. పట్టణంలోని శ్రీభవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయం భక్తుల రాక తో పోటెత్తింది. శివున్ని, అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అలాగే శివాలయంల్లో కూడా భక్తులు పెద్ద ఎత్తున హాజరై పార్వతి పరమేశ్వరలను దర్శించుకున్నారు. మ హిళలు కార్తీక దీపాలు వెలిగించారు. సోమవారపు ఒక్క పొద్దులు ఉండి సాయంత్రం తిరిగి శివాలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు. భవాని కుంకుమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు అనంతరం కార్తీక దీపోత్సవం నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున ఉత్సాహంగా పాల్గొని శివలింగం, ఓంకారం, అకృతిలో దీపాలు వెలిగించారు.




## హన్మకొండ రెడ్డి కాలనీలో రోజువారి చిట్టీలు, ఫైనాన్స్

## అధిక వడ్డీ (సిడి)లతో నడ్డి విరుస్తున్న అతగాడు

## సిటీకి బ్రతకడానికి వచ్చిన రూరల్ కుటుంబాలే టార్గెట్

## ఒక రోజు లేట్ అయితే పది రూపాయలు మిత్తి


## రాత్రి 12 గంటలు వరకు ఫోన్ లో పైసలు కోసం టార్చర్

**వరంగల్ క్రైం నవంబర్17 ప్రభాతవార్త** హనుమకొండ నగరం రెడ్డి కాలనీలో ఓ ప్రభుత్వ ఉద్యోగి భర్త రోజువారి చిట్టీలు ఫైనాన్స్ వ్యాపారంతో అమాయక కుటుంబాల నడ్డి విరుస్తున్నట్టు సమాచారం. సమాజ అభివృద్ధి కోసం, వ్యక్తుల అభ్యున్నతి కోసం విద్యా బుద్ధులు నేర్పే ప్రభుత్వ టీచర్ కుటుంబంలో ఉన్నటువంటి వ్యక్తి మంచి నడవడికతో కూడిన లక్షణాలను కల్గి ఆదార్శంగా నిలువాల్సింది పోయి గిరి గిరి దందాలతో అధిక వడ్డి వ్యాపారం తో అరాచకాలు సృష్టిస్తుంటే చూసేవారు ముక్కున వేలేసుకుంటున్నారు. అతగాడి ఆగడాలు మొత్తం సిటీకి బ్రతకడానికి వచ్చిన రూరల్ కుటుంబాలు రిక్షా కార్మికులు రోజువారి కూలీలను ఆసరా చేసుకుని పరిచయాలు పెంచుకొని గిరి గిరి లు, అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తూ రోజంతా చేసిన రెక్కల కష్టాన్ని దొచుకొని పోతున్నడని వాపోతున్నారు. రోజువారీ వసుల్లో భాగంగా ఒకరోజు ఆలస్యం అయితే పది రూపాయలు (సిడి)మిత్తి వేస్తూ రాత్రి 12 గంటలైనా పైసల కోసం ఫోన్లో టార్చర్ పెడతాడంటూ బాధితులు వాపోతున్నారు. ప్రభుత్వ టీచర్ భర్త గిరి గిరి దందా దాదాపు వందల్లోనే ఉంటారని ఈ నోటా నోటా నగరం నడిబొడ్డున అతగాడి ఆగడాలు ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదని కోడై కోస్తుందని తెలుపుతున్నారు. కిస్తీలు ఆగితే వడ్డీకి చక్ర వడ్డీలు కలుపుతూ వేలకు వేలు వసూలు చేస్తూ తెలివిగా దోచుకుంటున్నా వడ్డి వ్యాపారిపై బాధితులు సంబంధిత పోలీసులను ఆశ్రయించడానికి సిద్ధమ వుతున్నట్టు సమాచారం.

## మాజీ ఎంపీపీకి పరామర్శ

*చెన్నారావుపేట, నవంబర్ 17, (ప్రభాతవార్త)*

మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ ను మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సోమవారం పరామర్శించారు. మాజీ ఎంపీపీ తండ్రి మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య అనారోగ్యంతో ఆదివారం నాడు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్



విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి మాజీ సర్పంచ్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బానోత్ పత్తి నాయక్, జున్నుతుల రాంరెడ్డి, నెక్కొండ మండల నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, దుగ్గొండి మాజీ ఎంపీపీ భద్రయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అమ్మ రాజేష్, కొండవీటి ప్రదీప్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్, మండల కార్యదర్శి సాదు నర్సింగరావు కుండే మల్లయ్య, బోడ మురళి నాయక్, బుర్ర సుదర్శన్ గౌడ్, కందికొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటిడీఎంహెచ్‌వో

*ఖానాపురం, నవంబర్ 17, (ప్రభాతవార్త)*

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, మంగళవారిపేట సబ్‌సెంటర్‌ను డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సబ్ సెంటర్లలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు



సంరక్షణ, గర్భిణీ స్త్రీల నమోదు ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ, వ్యాధి నిరోధక టీకాలు, ఎన్‌సీడీ స్క్రీనింగ్ గురించి అడిగి తెలుసుకొని పలు సూచనలు ఇచ్చారు. భారతదేశంలో ఐదేళ్ల లోపు పిల్లలలో నిమోనియా వల్ల కలిగే అనారోగ్యం, మరణాలను తగ్గించడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న నిమోనియా లక్షణాలు నివారణ చర్యలు, టీకాలు, శీఘ్ర చికిత్స, అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. సరైన సమయంలో చికిత్స అందించడం, తల్లులకు ప్రత్యేక శిశు పాలన పద్ధతులు, విటమిన్ ఏ సప్లిమెంటేషన్, పరిశుభ్రత అవగాహన కల్పించారు. ప్రతి సంవత్సరం నవంబర్ 12 నుండి ఫిబ్రవరి చివరి వరకు ఈ ప్రచారం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య హెల్త్ సూపర్వైజర్ లు దామోదర్ రెడ్డి, దేవిక ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస చారి నర్సింగ్ ఆఫీసర్ సబిత హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్, మోక్షమేరి ప్రతిభ భార్గవి ఆశా కార్యకర్తలు భవాని, రమా, సునీత సుజాత, రఫీనా మొదలగు వారు పాల్గొన్నారు.



## విద్యుద్ఘాతంతో గడ్డివాము దగ్ధం

*దుగ్గొండి, నవంబర్ 17, (ప్రభాతవార్త)*

విద్యుత్ తీగలు తాకి వాహనంపై తరలిస్తున్న గడ్డి దగ్ధమైన సంఘటన మండలంలోని పొనక్ గ్రామంలో సోమవారం నెలకొంది. స్థానికులు, డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం దుగ్గొండి మండలంలోని పొనకల్ గ్రామంలోని ఆరెపల్లెకు గడ్డి కట్టల లోడ్ తో వస్తున్న బులెరో వాహనం పొనకల్ చెరువు కట్ట సమీపంలోకి రాగానే కట్టపై ఉన్న విద్యుత్ తీగలు తాకడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన డ్రైవర్, అందులో ఉన్న మరో వ్యక్తి వాహనం నుంచి కిందికి దిగి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. అటువైపుగా వస్తున్న వాహనదారులు పొనకల్ గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులు అంతా వచ్చి బకెట్లతో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ లోగా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పారు. గ్రామస్తుల సమన్వయంతో వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. కట్టకు దిగువనే కోతకు సిద్దంగా వందల ఎకరా వరి పైరు ఉడటంతో రైతులు ఆందోళన చెందారు. ఎట్టకేలకు మంటలు అదుపులోకి రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. గత రెడు రోజులుగా గడ్డికట్టలు తరలిస్తున్నారు. అయితే డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి గడ్డి కట్టల ఎత్తును పెంచడంతో ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు వెల్లడించారు.

## అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ నూతన కమిటీ ఎన్నిక

*గార్ల,నవంబర్17,(ప్రభాతవార్త):*

తెలంగాణ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు డోర్నకల్ ప్రాజెక్టు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిఐటియు గార్ల, డోర్నకల్ మండలాల కన్వీనర్లు కందునూరి శ్రీనివాస్, దాసరి మల్లేశంలు సోమవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. డోర్నకల్ ప్రాజెక్ట



యూనియన్ అధ్యక్షురాలిగా సంధ్య, కార్యదర్శిగా నీలాదేవి, కోశాధికారిగా వనజ, ఉపాధ్యక్షులుగా పద్మ, విక్టోరియా, సహాయ కార్యదర్శులుగా భద్రకాళి, వసంత, సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణకుమారి, కమిటీ సభ్యులుగా సుజాత, ఉపేంద్ర, పద్మ, గోరి, రుక్కమ్మ, లక్ష్మి, విజయలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికకు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్నేహబిందు పర్యవేక్షకులుగా ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడిలను ప్రభుత్వం నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి 26వేల వేతనాలు చెల్లించాలని, కేంద్ర బడ్జెట్లో నిధుల కేటాయింపును పెంచి ఐసిడిఎస్‌ను సంస్థాగతం చేయాలని, అంగన్వాడి వర్కర్లను, హెల్పర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు.

## వ్యక్తి దారుణ హత్య.

*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.*

ఏటూరునాగారం గ్రామానికి చెందిన జాడి సమ్మయ్య(38) అనే ఎలక్ట్రీషియన్ ను ముగ్గురు వ్యక్తులు స్తంభానికి కట్టి హత్య చేసిన ఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది. ఆదివారం ఉదయం 9 గంటలకు తన ఇంటి వద్ద లాలాయిగూడెం కు చెందిన సల్లూరి పవిత్ర అనే అమ్మాయి డబ్బులు ఇవ్వాలని, అందుచేత లాలయిగూడెం వెళ్తున్నానని చెప్పినట్లు తెలిపారు. లాలయిగూడెం కి వచ్చి డబ్బులు ఇవ్వాలని పవిత్ర, ఆమె తాత సల్లూరి సాంబయ్య, సల్లూరి అనసూర్య అనే ముగ్గురు వ్యక్తులతో జాడి సమ్మయ్య గొడవపడడం జరిగింది. సమ్మయ్య ను పై ముగ్గురు సల్లూరి సాంబయ్య రేకుల షెడ్ క్రింద సిమెంట్ స్థంబానికి కట్టేసి కొట్టడం జరిగింది. ఆదివారంం ఇంటి నుంచి లాలయిగూడెం వెళ్లిన జాడి సమ్మయ్య ఇంటికి రాలేదని సోమవారం ఉదయం రోజున ఉదయం 6 గంటలకు లాలయిగూడెం కు చెందిన జాడి సమ్మయ్య దూరపు బంధువుకి చరవాణిలో సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికివెళ్లి చూసేసరికి జాడి సమ్మయ్య మరణించి ఉన్నాడని మృతుని బందువులకు చరవాణి ద్వారా తెలియజేయడం జరిగింది. ములుగు సిఐ ధారం సురేష్ ఆధ్వర్యంలో ములుగు ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వరరావు, క్లూస్ టీం సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని నేరానికి సంబందించిన సాక్ష్యాదారాలను సేకరించి మృతుని యొక్క తమ్ముడు అయిన జాడి నాగరాజు ఇచ్చిన దరఖాస్తు మేరకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ములుగు స్టేషన్ హౌస్ ఆఫీసర్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.




## అసలే అక్రమ ఇసుకదందా..

### అపై టీస్టాల్ వద్ద రోడ్డుపై పార్కింగ్

### అధికారుల కనుసైగల్లో ఇసుకదందా..?

### మరణ ప్రమాధాలు జరుగుతున్నా..

### మాకేం సంబంధం అన్నట్లు వ్యవహరిస్తున్న అధికారులపై

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

*నెల్లికుదురు,నవంబర్ 17,(ప్రభాతవార్త)*

తొర్రూరు డివిజన్‌లోని తొర్రూరు, నెల్లికుదురు, చిన్నగూడురు, నర్సింహులపేట, చిన్నగూడురు, పెద్దవంగర మండలాల ఆకేరువాగు పరివాహక ప్రాంతాల నుండి అక్రమ ఇసుక రవాణా జోరుగా జరుగుతుంది. ఇందిరమ్మ ఇండ్లకు ఏ అధికారులు పర్మిషన్ ఇస్తున్నారో కానీ, ఇదే అదునుగా భావించి ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సంగతి ఏమో కానీ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా జోరుగు జరుగుతుంది. ఇందిరమ్మ ఇండ్లకు అధికారులు పర్మిషన్ ఇస్తే ఏఇసుక రిచ్‌కు పర్మిషన్ ఇస్తున్నారు..ఏ సమయంలో ఇసుక తోలుకోవాలి అనేది ఏమి అధికారులు పట్టించుకోవడం లేదని పరోక్షంగా అధికారులే అక్రమ ఇసుకకు బలాన్ని ఇస్తూ అందినంత కిందిస్థాయి ఉద్యోగుల ద్వార లాగేస్తున్నారని డివిజన్ వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల ఇసుకతో అతివేగంగా పోతున్న ట్రాక్టర్లతో ఆక్సిడెంట్లు అయ్యి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి, ఐనా ఇంతవరకు వాహనాల డ్రైవర్లకు సరైనా డ్రైవింగ్ లైసెన్సు ఉన్నాయా..లేదా ..! ఎందుకు ప్రమాధాలు జరుగుతున్నాయని చూడాల్సిన ఆర్టీఓ అధికారులు జాడపత్తాలేరని కనీసం ఎక్కడైన డ్రైవింగ్‌కు సంబందించిన ప్రత్యేక కార్యక్రమం చేపట్టి ప్రమాధాలకు కారణాలను తెలుసుకునే ప్రయత్నం





చేయడం లేదని, అసలు జిల్లాలో ఆర్టిఓ అధికారులు ఉన్నట్లా లేనట్లా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక పర్మీషన్ ఇచ్చినప్పుడు ఇసుక దందా ఎలా జరుగుతుందో చూడాల్సిన బాధ్యత రెవిన్యు అధికారులది కాదా, ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు అడుగుతున్నారు. ఆకేరువాగు పరివాహక ప్రాంతాల్లోని ఇసుక రీచ్‌ల్లో ఇసుక ఉందా లేదా అప్రదేశంలో పర్మిషన్ ఇవ్వాల వద్దాఅని అని పరిశీలిస్తూ అక్రమ ఇసుక నియంత్రించే మైనింగ్ అధికారులు మచ్చుకైనా కన్పించడం లేదని అశాఖ అధికారులు జిల్లాలో ఉన్నారు అనే కనీసం భయం లేకుండా అక్రమ ఇసుక రవాణ జరుగుతుండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక పోలీసులు పోలీస్‌స్టేషన్ ముందుగా అక్రమ ఇసుక ట్రాక్టర్లు పోతున్నా కనీసం మందలించడం లేదని, ఇసుక మాకు సంబంధం లేదని అనడంలో మర్మమేమిటని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ శాఖలు ఇన్ని ఉన్నప్పటికి ఇసుక దందా జరుగుందో అర్థం కావడం లేదని ప్రజల్లో ఆలోచనలు రేకెత్తిస్తున్నాయి. ఇదంతా ఇలా ఉంటే అక్రమ ఇసుకరవాణా దారులు దర్జాగా భస్టాండ్ నడిసెంటర్లో ఆపుకుని, టీస్టాల్ల వద్ద బైపాస్ చేస్తుండటంతో ప్రభుత్వ శాఖల పనితీరు ఎలా ఉందో...ఏశాఖ అంటే ఇసుకదందా వ్యక్తులకు భయం ఉందో ఇట్టే తెలిసిపోతుందని బహిరంగా ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు ఇసుక దందాను నిరోధించడంతోపాటు ప్రమాధాలను నివారించాలని కోరుతున్నారు.

## గడ్డిమందు తాగి యువకుడి ఆత్మహత్య

*తరిగొప్పుల, నవంబరు 17 (ప్రభాతవార్త) :*

గడ్డిమందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన సోమవారం తరిగొప్పుల మండలం నర్సాపూర్ గ్రామంలో నెలకొంది. సంఘటనకు సంబంధించి గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. నర్సాపూర్ గ్రామానికి చెందిన పల్లె సంజయ్(19) తల్లి అనారోగ్యంతో ఇటీవల మరణించగా, తండ్రి చాలాఏళ్లక్రితమే మరణించారని తెలిపారు. కాగా, ప్రేమవిఫలమైన సంజయ్ మనస్థాపం చెంది ఆదివారం సాయంత్రం ఎవరూలేని సమయంలో గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన స్థానికులు చికిత్సనిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ యువకుడు సోమవారం మృతిచెందాడని తెలిపారు.

# కాటారం వార్త

# బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-బయోమెట్రిక్ హాజరు పరిశీలన ఆధారంగానే వేతనాల చెల్లింపు**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

అన్ని శాఖల అధికారులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో బయోమెట్రిక్ హాజరు నమోదుపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..శాఖల వారీగా బయోమెట్రిక్ హాజరు నమోదు తప్పనిసరి చేస్తూ, బయోమెట్రిక్ హాజరు పరిశీలన ఆధారంగా మాత్రమే వేతనాలు చెల్లించే విధానం అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. హాజరులో నిర్లక్ష్యం కనిపించినట్లయితే సంబంధిత శాఖాధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమయ పాలన పాటిస్తూ బయోమెట్రిక్ హాజరు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంఫాక్ట్ క్లబ్ కాటారం డివిజన్ అధ్యక్షులుగా వేల్పుల చంద్రమౌళి నియామకం

కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త



ఐసిఐ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్స్ అకాడమీ 2025-26 ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఐసిఐ ఇంపాక్ట్ క్లబ్ ఫౌండర్ గంపా నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఐసిఐ ఇంపాక్ట్ క్లబ్ కాటారం డివిజన్ అధ్యక్షులుగా వేల్పుల చంద్రమౌళిని అధికారికంగా నియమిస్తూ నియామక పత్రాన్ని ఐసిఐ ఇంపాక్ట్ క్లబ్ నేషనల్ ప్రెసిడెంట్ మాధవి అందజేసినట్లు తెలిపారు. ఈ నియామకంతో కాటారం డివిజన్‌లో ఇంపాక్ట్ క్లబ్ సేవలు మరింత విస్తరించనున్నాయని, యువతలో నాయకత్వ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి ఐసిఐ ఇంపాక్ట్ క్లబ్ ప్రతినిధులు, ట్రైనర్లు, సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ట్రైబల్ విద్యార్థి ఎంపిక

**-విద్యార్థి అజయ్‌ను అభినందించిన ప్రిన్సిపాల్ రాజేందర్**

కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త



ఈ నెల 7నుండి 9 వరకు మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి యు/17 ఇయర్స్ హ్యాండ్ బాల్ చాంపియన్‌షిప్‌లో వరంగల్ జట్టు తరుపున కాటారం గురుకులం క్రీడాకారుడు బి.అజయ్ అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లా గోల్డ్ మెడల్ సాధించినట్లు ట్రైబల్ పాఠశాల బాలుర ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ సోమవారం తెలిపారు. అందులో భాగంగా జాతీయ స్థాయికి ఈ నెల 27 నుండి 30వరకు కర్ణాటక రాష్ట్రంలోని తుమకూరు జిల్లాలో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌జిఎఫ్‌ఐ కార్యదర్శి జైపాల్, పేట సంఘం ప్రెసిడెంట్ శిరంగి రమేష్ తెలిపారు. వీరి ఎంపిక పట్ల కళశాల ప్రిన్సిపాల్ హెచ్. రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటయ్య, పీడి మహేందర్, పిఈటి శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్ ఉపాధ్యాయులు హర్షం వక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మానవత్వానికి సలాం

మహదేవపూర్, నవంబర్ 17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవాలయ దర్శనానికి వచ్చిన వరంగల్‌కు చెందిన ఆడపు రవీందర్ తన మోటో సెల్ ఫోన్ ఆలయంలో మర్చిపోయాడు. దీంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్‌లు దూది శ్రీనివాస్ గౌడ్, కె.రవీందర్‌లు బాధితునికి సెల్ ఫోన్ అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈసందర్భంగా వారికి బాధితుడు రవీందర్ కృతజ్ఞతలు తెలియజేసుకున్నాడు.



## భక్తి భావం చాటుకున్న దంపతులు

**-ఆలయంలో భక్తులకు పాలు పంపిణీ చేసిన చెమ్మాల మధుప్రియ-సుధీర్**

**-దాతృత్వంపై వెల్లువెత్తిన ప్రశంసలు**

మహదేవపూర్, నవంబర్ 17, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని కార్తీక చివరి సోమవారం సందర్భంగా



దైవ దర్శనార్థం ఆలయానికి వచ్చిన భక్తులకు, ఉపవాస దీక్షలో ఉన్న మహిళలకు, స్వాములకు ఆలయ ప్రాంగణంలో చెమ్మాల మధుప్రియ -సుధీర్ దంపతులు సుమారు 20 లీటర్ల పాలు పంపిణీ చేసి భక్తి భావం చాటుకున్నారు. ఈసందర్భంగా భక్తులకు పాల వితరణ చేసిన చెమ్మాల మధుప్రియ-సుధీర్ దంపతులను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల పవన్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ కట్‌కు..టెక్నాలజీ చెక్...!

**-ధన్వాడ సబ్‌స్టేషన్‌లో ఆటోమేషన్ ప్రారంభం**

కాటారం, నవంబర్ 17, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ధన్వాడ సబ్ స్టేషన్‌లో సోమవారం ఆటోమేషన్ రియట్ టైం ఫీడర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(ఆర్‌టిఎఫ్ఎం)ను ఎంఆర్‌టి డిఈ, కాటారం ఏడిఈ నాగరాజు, ఎంఆర్‌టి ఏడిఈ, ఎంఆర్‌టి సబ్ ఇంజనీర్ సిహెచ్.మహేష్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..దీని వల్ల కంట్రోల్ రూం నుంచే సబ్‌స్టేషన్‌లను ఆపరేటర్లు లేకుండా నియంత్రించవచ్చని అన్నారు. ఈయొక్క ఆటోమేషన్ వ్యవస్థలు విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించడానికి, సామర్థ్యాన్ని పెంచడానికి, మానవ ప్రమేయం లేకుండా వ్యవస్థలను నియంత్రించడానికి సహాయపడతాయని తెలిపారు. కార్యక్రమంలో కాటారం లైన్ ఇన్స్‌పెక్టర్ కిరణ్ కాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ ధర్మకర్తల కోసం దరఖాస్తుల ఆహ్వానం

మహదేవపూర్, నవంబర్ 17, ప్రభాతవార్త

దేవాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వుల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవాలయంలో ధర్మకర్తల కోసం అక్టోబర్ 22 ప్రచురించడం జరిగిందని ఆలయ ఈఓ ఎస్.మహేష్ సోమవారం ప్రకటనలో పేన్నారు. ప్రచురించబడిన 20రోజుల అనంతరం ధర్మకర్తల మండలిని నియమించడం జరుగుతుందని తెలిపారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు ధర్మకర్తగా నియామకం కొరకు వారి దరఖాస్తులను సెక్షన్ 17 నందలి ఉప సెక్షన్(3) ననుసరించి నిర్ణీత ప్రొఫార్మాలో నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 20రోజుల లోపు దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయక కమీషనర్ వరంగల్‌కి పంపవచ్చునని తెలిపారు.

## ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-భూపాలపల్లి మంజూర్‌నగర్‌లో ఇండియా బ్యాంక్ ప్రారంభం**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం మంజూరు నగర్‌లో భూపాలపల్లి నూతన శాఖను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా ప్రజలకు ఆధునిక, సమగ్ర బ్యాంకింగ్ సేవలను అందించాలనే లక్ష్యంతో, ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఇండియా బ్యాంక్ జిల్లాలో నూతన శాఖను ప్రారంభించినట్లు తెలిపారు. ఇండియా బ్యాంక్ శాఖను ఏర్పాటు చేయడం వలన వ్యాపారులకు, రైతులకు, మరియు సాధారణ ప్రజలకు ఆర్థిక కార్యకలాపాలు నిర్వహణకు సౌలభ్యత కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన రుణాలు, సబ్సిడీలు మరియు ఇతర ప్రాధాన్యత రంగాలకు బ్యాంకింగ్ సేవలను ప్రజలకు సులభంగా అందించి సేవల్లో మన్ననలు పొందాలని సూచించారు. బ్యాంక్ సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఎల్డిఎం తిరుపతి, ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రాణేష్ కుమార్, డిప్యూటీ జోనల్ మేనేజర్ కేశవరావు, జోనల్ మేనేజర్ సుధాకర్ రావు, భూపాలపల్లి శాఖ బ్యాంక్ మేనేజర్ ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు దిశా కమిటీ సమావేశం

**-హజరుకానున్న వరంగల్ ఎంపి కడియం కావ్య**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



నేడు ఉదయం 10 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అధ్యక్షతన దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు డిఆర్డీఓ బాలకృష్ణ తెలిపారు. జిల్లాకు చెందిన పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి, శాసన సభ్యులు తదితరులు పాల్గొంటారని, కావున జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

# రిజిస్ట్రేషన్ లేకుండా నడుస్తున్న ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటాం

**-రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశంలో హెచ్చరించిన కలెక్టర్ రాహుల్ శర్మ**

**-ఆరోగ్య సంస్థలు రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించాలి**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



జిల్లాలో వైద్యసేవలు నాణ్యతగా, పారదర్శకంగా అందించడానికి ప్రతి ఆరోగ్య సంస్థ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఒసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలు, క్లినిక్స్ నమోదు (రిజిస్ట్రేషన్) మరియు పునరుద్ధరణ (రెన్యూవల్) ప్రక్రియలను సమీక్షించారు. రోగుల భద్రత, వైద్య నైతిక విలువలు, అవసరమైన సిబ్బంది, పరికరాలు సంబంధిత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో సంబంధిత అధికారులతో కలిసి ఖచ్చితంగా పరిశీలించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేకుండా నడుస్తున్న ఆసుపత్రులు లేదా వైద్య నదుపాయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే దరఖాస్తులు సమర్పించిన కేంద్రాల పరిశీలనను వేగవంతం చేసి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. పోలీస్, వైద్య, పంచాయతీ, మున్సిపల్, ఐఎంఏ అధికారులతో కలిసి సంయుక్తంగా టీము ఏర్పాటు చేయాలని అన్నారు. టీములు తనిఖీ నివేదికను నిర్ణీత ప్రొఫార్మాలో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ కానీ స్కానింగ్ కేంద్రాలు, లాబ్స్ ఉంటే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పీ నరేష్ కుమార్, జిల్లా వైద్యాధికారి డామధుసూదన్, ఐఎంఏ అధ్యక్షులు డా కిరణ్, మారి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సదానందం తదితరులు పాల్గొన్నారు.



## ఐలమ్మకు వీల్ చైర్‌ను అందజేసిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ఏకార్ పల్లి గ్రామానికి చెందిన పి.ఐలమ్మ లోకోమోటర్ వ్యాధితో బాధపడుతూ నడవలేక పోతున్నానని తనకు వీల్ చైర్ ఇప్పించాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహిళా సంక్షేమ అధికారిని ఐలమ్మకు తక్షణమే వీల్ చైర్ మంజూరు చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో తన సమస్య పట్ల తక్షణమే స్పందించి వీల్ చైర్ అందచేయడం పట్ల ఐలమ్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# 19న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలి

**-ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న**

చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 19న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న అన్నారు. రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్గొండ జిల్లాకు చెందిన మాజీ ఎంపీ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాల్వకు సూర్యాపేట జిల్లాకు బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 19న హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ఏఐకేఎఫ్, అఖిల భారత రైతు సమైక్య, ఏఐఏడబ్ల్యూఎఫ్ అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా వాల్ పోస్టర్లను సోమవారం మండలంలోని పాపాయిపేట గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో సాగునీరు త్రాగునీరు సమస్య జటిలంగా ఉందని ప్రజలు నిత్యం కరువుతో ఆకలి చావులతో అల్లాడుతు మరోపక్క తాగునీరు ఫ్లోరైడ్ తో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతమంతా అవస్థలు పడుతున్నా సమయంలో తుంగతుర్తి సూర్యాపేట కోదాడ ప్రాంతాలతో పాటు ఖమ్మం వరంగల్ జిల్లాల్లో ఎగువ ప్రాంతాలకు శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంత ప్రజలకు త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో 1996 సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించి అట్టి పనులు పూర్తి చేసేందుకు అనేక పోరాటాలు చేసిన కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశకు నామకరణం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్ ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్, రైతు సంఘం నాయకులు మెతుకుపల్లి రాజిరెడ్డి, మొర్రి శ్రీను, కార్మిక సంఘం నాయకులు అబ్బదాసి అశోక్, ఎండి గోరెమియ తదితరులు పాల్గొన్నారు.

## పంతులుపల్లిలో ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

నల్లబెల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త



నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామంలో స్థానిక అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా వయోవృద్ధులకు సన్మానం నిర్వహించారు. స్థానిక అంగన్వాడి టీచర్ ఆవునూరి సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమం, గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు కదురు పుల్లమ్మ , వృద్ధులు ఊటుకూరి సరోజన, ఆసం చిలుకమ్మ, అంబాల సరోజన, కూస మల్లికాంబ, యాదగిరి సమ్మక్క, తాళ్లపల్లి రామక్క లకు ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వృద్ధులను చేరదీసి ఆదుకుంటే దైవాన్ని పూజించినట్లే అని, వృద్ధుల సామాజిక ఆర్థిక బాధ్యతను కుటుంబ సభ్యులు తీసుకోవాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిత్యం పర్యవేక్షిస్తూ వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి తన స్వంత ఖర్చులతో వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. వీరితోపాటు ఈకార్యక్రమంలో ఎంవి పల్లి మాజీ సర్పంచ్ ఆసం చంద్రమోళి, నాగరాజు పల్లి పంచాయతీకార్యదర్శి డాక్టర్ ఆర్. విష్ణు, ఎంపీపీఎస్ పంతులుపల్లి పాఠశాల ఏపీసి చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి, ఉపాధ్యాయులు కూనమళ్ల రాజన్ బాబు, కూస కొమురెల్లి, అనుముల రామచంద్రు, ఎరుకల జనార్ధన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**-అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



వ్యవసాయ అధికారులు, ధాన్యం కొనుగోలు నిర్వాహకులు ధాన్యం కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. సోమవారం పట్టణంలోని రైతువేదికలో నర్సంపేట డివిజన్ స్థాయి వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు కేవలం ప్రభుత్వ నియమ నిబంధనల అనుసరించి, నాణ్యత ప్రమాణాలు ఉన్నటువంటి వరి ధాన్యాన్ని మాత్రమే, నిర్వాహకులు రైతుల నుండి కొనుగోలు చేయాలని, వరి ధాన్య తేమ శాతం 17 లేదా అంతకన్నా తక్కువ మాత్రమే ఉండాలని సూచించారు. రైతులు కూడా పూర్తిగా పరిపక్వం అయినటువంటి వరిని మాత్రమే, వరి కోత యంత్రాల యొక్క బ్లోయర్ ఆన్ లో ఉంచి, హార్వెస్టర్ స్పీడు 18నుండి 20 తో ఉంచి, ఎలాంటి తాలు లేకుండా వరి ధాన్యం కోయాలని, ఇంకా స్వల్పముగా ఏమైనా తాలు ఉన్నట్లయితే, వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన అధునాతన క్లీనర్లలో పోసి తాలు లేనటువంటి పరిశుభ్రమైన ధాన్యాన్ని మాత్రమే సెంటర్లకు అమ్మాలని, ఈ విషయాలను రైతులందరికీ అవగాహన కల్పించాలని అందరు సెంటర్ నిర్వాహకులను, అధికారులను కోరినారు. కొనుగోలు కేంద్రాల స్థల విస్తీర్ణం ప్రభుత్వ నిర్దేశించిన విధంగా కనిష్టంగా ఒక ఎకరం ఉండాలని, ఇతర అన్ని అంశాలను కచ్చితంగా కలిగి ఉండవలెనని తెలిపినారు. గన్ని సంచులు సెంటర్ నిర్వాహకులు వ్యవసాయ విస్తరణ అధికారి, టోకెన్ అందజేసినటువంటి రైతులకు మాత్రమే ఇవ్వాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్వాన్సా ఏ ఒక్క రైతుకు కూడా గన్ని సంచులు ఇవ్వకూడదని , ప్రతి రైతు తన ధాన్యాన్ని తప్పనిసరిగా కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురావాలని, నేరుగా మిల్లులకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లవద్దని సూచించారు. సెంటర్ నిర్వాహకులు ఎప్పటికప్పుడు మిల్లులో అన్లోడ్ అయినటువంటి ధాన్యంనకు సంబంధించిన ట్రక్ షీట్లు, టోకెన్లు సంబంధిత మిల్లుల నుంచి వెంటవెంటనే తెప్పించుకొని, 24 గంటల్లోపు, ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని అన్నారు. సెంటర్ నిర్వాహకులు, కౌలు రైతులవి, సొంత రైతులకు సంబంధించిన ధాన్యం వేరువేరు ట్రక్కులలో , అలాగే పాత గన్నీలలో నింపిన ధాన్యం కొత్త గన్నీలలో నింపిన ధాన్యం, వేరువేరు ట్రక్కులలో ,మిల్లులకు పంపాలని సూచించారు. సెంటర్ నిర్వాహకులు ఎలాంటి అవకతవకలు లేకుండా, సజావుగా కొనుగోళ్లు చేపట్టాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, సహాయ వ్యవసాయ సంచాలకులు, నర్సంపేట కే దామోదర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి, నీరజ, రెవెన్యూ డివిజనల్ అధికారి,పి. ఉమారాణి, అడిషనల్ డీఆర్డీఓ రేణుక, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా సివిల్ సప్లై అధికారి కిష్టయ్య, డిటి,సివిల్ సప్లై, నర్సంపేట సంధ్యారాణి, నర్సంపేట డివిజన్ 6 మండలాల వ్యవసాయ అధికారులు నర్సంపేట డివిజన్ నకు చెందిన సహకార, ఐకెపి, మ్యాక్స్, రైతు ఉత్పత్తిదారు సంఘాల వరి కొనుగోలు కేంద్రాల సీఈఓలు, ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు

చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

ఆలయం అభివృద్ధికి సహకరించక అడ్డుకుందామని కుట్ర పన్నితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది నారాయణ రెడ్డి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజేందర్‌లు అన్నారు. వృద్ధాశ్రమం సంక్షేమ సంఘం అడ్డుకుంటామని చేసిన వాఖ్యాలను వారు తీవ్రంగా ఖండించారు. సందర్భంగా లేవనితో మాట్లాడుతూ సిద్దేశ్వర ఆలయం కమిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే సహకారంతో ప్రొసీడింగ్ కాపీ రావడం జరిగిందన్నారు. గుడి ప్రాంగణం స్థలంలోనే కమిటీ హాల్ నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. కొంతమంది నాయకులకు అవగాహన లేక వృద్ధులకి భవనం నిర్మిస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరు గమనించవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

# పిల్లలను ఆరోగ్యంగా ఉంచడమే ప్రభుత్వ లక్ష్యం

.మంత్రి సీతక్క.

**పౌష్టికాహార లోపం లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యం.**
**అంగన్వాడి కేంద్రాలపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహణ.**
**కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు.**
**ప్రీస్కూల్ చిన్నారులకు 100 మి.లీ పాలు పంపిణీ.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా సోమవారం ప్రీస్కూల్ చిన్నారులకు ప్రతిరోజు 100 మి.లీ పాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పీవో చిత్రమిశ్ర, అదనపు కలెక్టర్ మహేందర్ జి లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని అధిగమించి తెలంగాణ రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత తెలంగాణగా మార్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని, అంగన్వాడి కేంద్రాల్లో 3 నుండి 6 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు ప్రతిరోజు పాలను అందజేయడం జరుగుతుందని, ములుగు జిల్లాలో పేదరికంలో ఉన్న పిల్లలు అధిక సంఖ్యలో ఉండడంతో ఈ నూతన కార్యక్రమాన్ని ఇక్కడి నుండే ప్రారంభించడం జరిగిందని వివరించారు. పిల్లలకు అందించే ప్రతి ఆహారాన్ని అంగన్వాడీ టీచర్లు ప్రతిరోజు పరిశీలించాలని, అనారోగ్యానికి గురి చేసే వస్తువులు వచ్చిన పక్షంలో వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అంగన్వాడి సెంటర్లను బలోపేతం చేయడానికి ఇప్పటికే పలు నిర్ణయాలు తీసుకున్నారని, ప్రతి టీచర్ కు చీరలు పంపిణీ చేయడంతో పాటు వేతనాలను పెంచడం జరిగిందని అన్నారు. సొంత పిల్లల్లాగానే అంగన్వాడి పిల్లలను చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని సైతం అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని తెలిపారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలకు దీటుగా సెంటర్లను బలోపేతం చేస్తున్నామని, ప్రతి సెంటర్ నిర్వాహకులు పిల్లల తల్లి దండ్రులతో నిత్యం సమావేశాలు నిర్వ హించాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు అనుకోకుండా మృతి చెందిన పక్షంలో వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం జీవో జారీ చేస్తుందని, సెంటర్లకు చెడ్డ పేరు రాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చడానికి కృషి చేస్తానని, అంగన్వాడి సెంటర్ లపై అంగన్వాడి సెంటర్ లపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అంగన్వాడీ టీచర్లు క్రియాశీల పాత్ర వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన కార్యక్రమాన్ని ములుగు జిల్లా నుండి ప్రారంభించడం సంతోషకరంగా ఉందని, జిల్లాలోని ప్రతి సెంటర్లో పిల్లలకు సరిపోను ఆట వస్తువులు, పౌష్టిక ఆహారం అందించ డానికి చర్యలు తీసుకుంటమని వివ రించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని అన్నారు. వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లు ఆవిష్కరించి మంత్రి సీతక్క మాట్లాడుతూ తల్లిదండ్రులను ఎవరైతే పిల్లలు నిర్లక్ష్యం చేస్తారో వారి నుండి ఆస్తులను జప్తు చేసి తల్లితండ్రుల మీద మార్పిడి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాలల హక్కుల వారోత్స వాల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ మరియు బాలి వివాహాలపై ఏర్పాటుచేసిన పోస్టర్లు మంత్రి ఆవిష్కరించారు. ఈ విషయంలో సిడిపిఒ లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు ఎంత కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాల పంపిణీని ప్రారంభించి ప్రీస్కూల్ చిన్నారులకు ఉచిత 100 మీ.లీ లీటర్ల పాలను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డిడబ్ల్యూఓ తుల రవి, సిడిపిఓ శిరీష, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి ధరఖాస్తుల వెల్లువ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**



కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 62 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలు 17, గృహ నిర్మాణ శాఖకు 12, పెన్షన్ 05, ఉపాధి కల్పనకు 01, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తుల వచ్చాయి. సమస్యలను విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన. 62 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలనలు కూడా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పట్టా రద్దు చేయాలి

**పేదలకు పట్టాలు ఇవ్వాలి**
**తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా**
**సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సోమ మల్లారెడ్డి**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర నాగారం సబ్ స్టేషన్ పరిధిలో, పేదలు వేసుకున్న గుడిసెలకు వెంటనే పట్టాలు జారీ చేయాలని, పుల్యాల వసంత పేరుతో మంజూరైన అక్రమ పట్టాలను రద్దు చేయాలని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిలి చిట్టిబాబు డిమాండ్ చేశారు. సోమవారం గోవిందరావుపేట తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా సోమ మల్లారెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు మాట్లాడుతూ పసర సుందరయ్య నగర్ పరిధిలోని సర్వే నెం.109 ప్రభుత్వ భూమిలో ఏడేళ్లుగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని తెలిపారు. అయితే పుల్యాల కృష్ణారెడ్డి అనే లాయర్, తన భార్య పుల్యాల వసంత పేరుతో 40 ఎకరాలను అక్రమంగా పట్టా చేసుకున్నాడని, తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ భూమిపై వారికి ఎలాంటి హక్కు లేదని, ఎక్కడా సాగు చేయడం లేదని అధికారులు స్పష్టంగా పేర్కొన్నారని వారు గుర్తుచేశారు. చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని అక్రమంగా సొంతం చేసుకున్న కృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే పేదలు నిర్మించుకున్న గుడిసెలకు వెంటనే పట్టాలు జారీ చేయాలని, వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి కాలనీ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ భూమి కోసం సిపిఎం పార్టీ ఇప్పటికే ఎన్నో సార్లు ఆందోళనలు చేసిన విషయాన్ని నాయకులు గుర్తు చేశారు. గతంలో ఐటీడీఏ పీవో మరియు అప్పటి ఇన్చార్జి కలెక్టర్ కృష్ణా ఆదిత్య కూడా ఇది ప్రభుత్వ భూమే అని స్పష్టం చేస్తూ, పుల్యాల వసంతకు హక్కులు లేవని నిర్ణయించిన విషయాన్ని వెల్లడించారు. అదే విధంగా హైకోర్టు కూడా ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పట్టా పొందినట్లు ధృవీకరిస్తూ కృష్ణారెడ్డి వేసిన పిటిషన్ను కొట్టి వేసిందని వారు వివరించారు. అయినా కూడా లాయర్ అనే బలం ఉపయోగించుకొని పేదలపై, రైతులపై కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిరగబెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని అక్రమ పట్టాను రద్దుచేసి పేదలకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గొంది రాజేష్, అంబాల మురళి, కడారి నాగరాజు, గుండు రామస్వామి, గుండు లెనిన్, కావ కోటేశ్వరరావు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, శాఖ కార్యదర్శి శ్రీరామోజు సువర్ణ, చిన్నపెల్లి అశోక్, కోయిల సులోచన, దేవరాజు గట్టు రామకృష్ణ, మన్సోజు బ్రహ్మాచారి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## నేడు జిల్లా కేంద్రంలో ర్యాలీ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము వికలాంగులు వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తులు సాధికార సంస్థ, పోలీస్ శాఖ సంయుక్తంగా నేటి మధ్యాహ్నం 12గంటలకు స్థానిక ఏరియా ఆసుపత్రి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయ ములుగు వరకు అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించడము జరుగుతుంది. జిల్లాలోని అధికారులు, యువతీ యువకులు తప్పక హాజరు అయి విజయవంతం చేయవలసిందిగా జిల్లా సంక్షేమ అధికారి తుల.రవి కోరారు.

## విద్యార్థులకు ఆటల పోటీలు

**మంగపేట నవంబర్17, ప్రభాతవార్త.**



కేంద్ర ప్రభుత్వం మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మంగపేట మండలంలో కస్తూరిబాయి గాంధీ బాలికల పాఠశాలలో బాలికలకు షటిల్, కమలాపురం హై స్కూల్ రన్నింగ్, షటిల్, తగ్గాఫ్ ఫర్ బాలికలకు గేమ్స్ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా మేనక, వానవాసి కళ్యాణ పరిషత్ రాష్ట్ర సహకార్యదర్శి ఠాగూర్ కేంద్ర సింగ్, వానవాసి ములుగు జిల్లా సంయోజక్, మేర యువ భారత్ ములుగు జిల్లా బ్లాక్ కోర్డినేటర్ పెండ్యాల దశరథం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ములుగు మెంబర్ ఇప్పలపెల్లి రమేష్, వానవాసి కళ్యాణ పరిషత్ ములుగు జిల్లా క్రీడా ప్రముఖ్. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు కప్ ట్రోఫి, గోల్డుమెడల్ ఇవ్వడం జరిగింది. మేనక మాట్లాడుతు క్రీడాల వలన మానసిక ఉల్లాసం తో పాటు, క్రమశిక్షణ, ఆరోగ్యం, టీమ్ మేనేజ్మెంట్ వంటి ఎన్నో ఉపయోగాలున్నాయని అన్నారు.

## పొగమంచులో ప్రయాణాలు వాయిదా వేసుకోండి

**ఎస్ఐ సూరి.**



**మంగపేట నవంబర్17, ప్రభాతవార్త.** చలికాలం మొదలు కావడంతో ఉదయం, సాయంత్రం పొగమంచు ఎక్కువగా ఉంటుందని దయచేసి ప్రయాణాలు వాయిదా వేసుకోండి అని మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి సోమవారం కోరారు. ప్రస్తుతం కాలంలో పొగ మంచు ఎక్కువగా ఉంటుంది కావున ప్రజలు తమ ప్రయాణాలను ఉదయం రాత్రి సమయంలో వాయిదా వేసుకోవాలని సరైన వెలుతు రు వచ్చిన తర్వాతనే ప్రయాణం చేయాలని రోడ్డుపైన ఎటువంటి వాహనాలను సరైన జాగ్రత్తలు లేకుండా నిలపరాదని కోరడం జరుగుతుంది ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు పాటించి పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు.

# అశేష జనవాహినినడుమ లక్ష పసుపు గౌరమ్మల ఊరేగింపు

### సకల శుభాలను ఇచ్చే గౌరీ మాతకు జననీరాజనం







**ప్రభాతవార్త ఏటూర్ నాగారం నవంబర్ 17:** మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్రఅయ్యప్ప దేవాలయంలో సోమవారం లక్ష పసుపు గౌరమ్మల పూజా కార్యక్రమం కని విని ఎరుగని రీతిలో భక్త జన సమూహము నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా అర్చకులు ఎల్లాప్రగడ రాధాకృష్ణ శర్మ, ఆనంద్ శర్మలు విగ్నేశ్వర పూజ, అర్చనలు, లక్ష పసుపు గౌరమ్మల పూజ ,గౌరీ దేవత అష్టోత్తరపూజలు కుంకుమ పూజలు, లలిత పారాయణం ను నిర్వహించి మంగళ హారతులు సమర్పించారు. కార్తీకమాస సోమవారం సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో తమ తమ ఇంటి వద్ద చేసినటు వంటి లక్షపసుపు గౌరమ్మలను శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో సామూహికంగా పూజలు నిర్వహించారు అనంతరం అశేష జనవాహిని నడుము లక్ష పసుపు గౌరమ్మలను పురవీధుల గుండా ఊరేగింపుగా మహిళలు కోలాటాలు నృత్యాలతో, ఆధ్యాంతం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా సకల శుభాలను ఇచ్చే గౌరీ దేవతకు జనం నీరాజనం పలికారు. అనంతరం పవిత్ర గోదావరి నది తీరంలోని ములకట్ట బ్రిడ్జి వద్ద గంగాదేవికి మహిళలు పసుపు కుంకుమలు ,దీప కాంతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి లక్ష గౌరమ్మ లను గోదావరిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోలుసాని గౌరీ శంకర్ అల్లి శ్రీనివాస్ స్వామి, సత్యం స్వామి, లాలయ్య స్వామి శంకర్ స్వామి, చంద్రమోహన్ స్వామి మాల ధారణ స్వాములు వివిధ మండలాల నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## పసర లోఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

### ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేందర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** సర మేడారం వెళ్లే రోడ్డో, 163వ జాతీయ రహదారి చౌరస్తా కి ఇరువైపులా ఉన్న షాపులను ములుగు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేందర్, ఫుడ్ సేఫ్టీ సీనియర్ అసిస్టెంట్ రాజేష్ నేతృత్వంలో సోమవారం సాయంత్రం సమయంలో తనిఖీలు నిర్వహించారు. స్వీట్ హౌస్, ఫాస్ట్ ఫుడ్ హోటల్స్ లను బేకరీలలో ఉండే వివిధ ఆహార పదార్థాలను అలాగే కిరాణా షాపులలో ఉండే నిత్యవసర సరుకులను ఆయిల్ ప్యాకెట్లను పరిశీలించారు. కిరాణా షాపులలో ఉండే పల్లి పట్టి బాక్సులను, ఆయిల్ ప్యాకెట్లను ఆహార పదార్థాలకు సంబంధించిన శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, పసర లో ఉన్న షాప్ యజమానులకు ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ ల గురించి,ఆహార పదార్థాల పై అవగాహన కల్పించామని అన్నారు. ఆహార పదార్థాల ప్రమాణాలు పాటించకుండా కలుషిత పదార్థాలను విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. షాప్ యజమానులకు తగు సూచనలు జారీ చేశారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి (పెద్ద అడిశర్ల పల్లి)17 నవంబర్ ప్రభాతవార్త :** మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి రాయితీతో చేప పిల్లల పంపిణీ చేస్తున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి పెద్ద చెరువులో 1లక్షల80 వేలు చేప పిల్లలను వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారి ఆర్థికంగా అభివృద్ధి చేయడంతో పాటు వారి కుటుంబాలకు జీవనో ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన అన్నారు . రాష్ట్రంలో మత్స్య సంపద పెంపొందించ తద్వారా మత్స్య కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జలాశయాల్లో నీరు సమృద్ధిగా ఉండటం వల్ల చేప పిల్లల పెంపకానికి అనువైన వాతావరణం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం చేపలను దిగుమతి స్థాయి నుండి ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం శుభప్రదం నామమని పేర్కొన్నారు. అలాగే చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సూచించారు, ఈ కార్యక్రమంలోఆయన వెంట జిల్లా మత్స్య శాఖ అధికారి రాజారాం, జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ కనుకు వెంకటనారాయణ, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు డైరెక్టర్లు వెలుగు రవి ముదిరాజ్,శ్రీను, లక్ష్మి ,వీరయ్య, ఎష్టిటి మారయ్య, ఎమ్మార్వో, ఎంపీడీవో, పార్టీ మండల అధ్యక్షులు అంగరేకులు నాగభూషణం, దొంతం సంజీవరెడ్డి, సిరాజ్ ఖాన్, ఎరుకల వెంకటయ్య గౌడ్, కొండూరు పవన్, యాది గౌడ్, గోవర్ధన్, నర్సిరెడ్డి, లింగంపల్లి వెంకటయ్య, కాసరపు శ్రీనివాస్, ముచ్చర్ల యాదగిరి, మాస భాస్కర్, ఎలిమినేటి నరసింహ, మహమ్మద్ జహంగీర్, రవి నాయక్, హరి నాయక్, జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, సలీం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దేవరకొండ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు మొక్కాల శేఖర్ ముదిరాజ్, సొసైటీ కార్యదర్శి మేకల నరసింహ, ఉపాధ్యక్షులు కొప్పెర సైదులు, సంఘం నాయకులు కాటమోని శ్రీశైలం, మేకల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## శేషమ్మగూడెం పింఛన్ లబ్ధిదారుల గ్రీవెన్స్ డే లో వినతి

### బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత



**నల్గొండ రూరల్ నవంబర్ 17, ప్రభాతవార్త:** నల్గొండ పట్టణంలోని 03 వ వార్డు శేషమ్మగూడెం గ్రామం మరియు సమీపంలోని ఎస్టీ కాలనీలో నివసిస్తున్న వృద్ధులు,వికలాంగులు,ఒంటరి మహిళకు సంబందించిన పెన్షన్ తమ గ్రామ పరిధిలోని నెలసరి రెండు, మూడు రోజులు పింఛన్ పంపిణీ చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ కోరారు. శేషమ్మగూడెం పింఛన్ లబ్ధిదారుల ప్రతి నెల పింఛన్ కొరకు నల్గొండ పట్టణంలోని 45 వార్డు రాంనగర్, బొట్టుగూడలో ఇస్తున్న పింఛన్ కొరకు సుమారు 10 కిలోమీటర్ల దూరం వెళ్తున్న తరుణంలో వృద్ధులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ఈరోజు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కలిసి వారి సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వృద్ధులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

# వారం రోజులుగా మిల్లు బయటే ధాన్యం లారీ

### పడిగాపులు పడుతున్న రైతులు

**తిప్పర్తి , నవంబర్ 17 ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి ఖరీదు చేసిన ధాన్యాన్ని మిల్లు యజమాని తిరస్కరించడంతో వారం రోజులుగా లారీ మిల్లు బయటే ఉంది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివరాలలోకి వెళితే....నల్గొండ మండలం శేషమ్మగూడ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. అయితే ఇదే గ్రామానికి చెందిన రైతులు పేర్ల నాగమ్మ 352 బస్తాలు, బొజ్జ శ్రీను 356 బస్తాలు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చారు. తేమ శాతం, తాలును పరిశీలించిన అనంతరం నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేసి లారీ ద్వారా తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి గ్రామంలోని సాయి వెంకటేశ్వర మిల్లుకు తరలించారు. ఇక్కడ మిల్లు యజమాని ధాన్యం బాగా లేదని తిరస్కరించారు. ఈనెల 13వ తేదీన కొనుగోలు కేంద్రం నుంచి మిల్లుకు తరలించిన లారీ వారం రోజులుగా బయటనే ఉంచారు. దీంతో రైతులు మిల్లు ముందు పడిగాపులు పడుతున్నారు. అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తెలిసిన నాయకులను కలుస్తూ మొరపెట్టుకుంటూ పడరాని పాట్లు పడుతున్నారు. అయినా మిల్లు యజమాని కనికరించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం దిగుమతి చేసుకోకుండా మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ధాన్యం బాగా లేకుంటే కొంత కట్ చేసుకోమని కోరినప్పటికీ యజమాని అందుకు అంగీకరించడం లేదని రైతులు వాపోయారు. తమకు న్యాయం చేయాలని రైతులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.



## కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయండి.

### సి.పి.ఐ (ఎం.ఎల్ )జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్

*నవంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*




భారత విప్లవోద్యమ నిర్మాత ప్రతిఘటన పోరాట రూపశిల్పి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభ హైదరాబాదులోని సుందర విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని ఆ, పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్ర పుల్లారెడ్డి 1942 క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో మద్రాసు ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతూ ఉద్యమంలో పాల్గొన్నారు .దేశానికి సంపూర్ణ స్వాతంత్రం రావాలంటే బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోనే జాతీయోద్యమం నడపాలని భావించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో కూడా పాల్గొన్నారు. సిపిఐ, సిపిఎం పార్లమెంటరీ రాజకీయ విధానాలను వ్యతిరేకిస్తూ, నూతన ప్రజాస్వామిక విప్లవమే ఏకైక మార్గం అన్నారు. భారత విప్లవోద్యమ నిర్మాణం కోసం గోదావరి నది పరివాహక ఫారెస్ట్ ప్రాంత జిల్లాలో ప్రతిఘటనోద్యమాన్ని నిర్మించారు . పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ 1984 నవంబర్ 9న కలకత్తా నగరంలో మురులయ్యారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 19వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 12 గంటలకు పార్టీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడమైనది .ఈ సభకు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారని కేంద్ర కమిటీ సభ్యులు వీకే పటోలి ఏఐకేఎంఎస్ జాతీయ నాయకులు వేములపల్లి వెంకటరామయ్య ఏపీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి ప్రసాద్ తెలంగాణ కార్యదర్శి వర్గ సభ్యులు జేవి చలపతిరావు ఐ ఎఫ్ టి యు జాతీయ నాయకులు బి ప్రదీప్ ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్, జి. ఝాన్సీ, నాయకురాలు వి సంధ్య తదితరులు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పుల్లారెడ్డి రచించిన వివిధ గ్రంథాలలోని కొన్నింటిని కూర్పు చేసి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ఏరిన రచనలు అనే పుస్తకావిష్కరణ ఉంటుందని అన్నారు.ఈ సభను జయప్రదం చేయాలని వివిధ వర్గాల ప్రజలను, వారు కోరారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ నాయకులు, బండి కోటేశ్వరరావు పిడిఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ పి వై ఎల్ జిల్లా నాయకులు శనిగరం చరణ్, కరుణాకర్ ,అనిల్, సంపత్ పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల సాధనలో ముఖ్యమంత్రి వైఖరి ఏమిటి

*నవంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్ల సాధనకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రోడ్ మ్యాప్ ని స్పష్టం చేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్ చేసినారు. హరిత కాకతీయ హోటల్ లో బీసీ రిజర్వేషన్ల కి సంబంధించి ముఖ్యమంత్రి కి లేఖ విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్ల కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లు, సవరణ బిల్లు, జీవో లాంటి అన్ని ప్రయత్నాలు విఫలమైనందు వలన రిజర్వేషన్ల సాధనకి రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను బలహీన వర్గాలకి తెలియజేయాలని డిమాండ్ చేసినారు. రిజర్వేషన్ల సాధనకు ఎదురవుతున్న అడ్డంకులను వాటిని అధిగమించటానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను, కేంద్ర ప్రభుత్వ సహకారానికి సంబంధించిన అన్ని అంశాలను ముఖ్యమంత్రికి లేఖ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేసినప్పుడే రిజర్వేషన్లు సాధించగలుగుతాం కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల సాధనకి కేంద్రంతో సంప్రదింపులు ప్రారంభించాలని అభిప్రాయబడినారు. డిసెంబర్ 1 నుండి పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమవుతున్నాయి, కాబట్టి రిజర్వేషన్ల సాధనకి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి రిజర్వేషన్ల అంశాన్ని పార్లమెంట్ లో లేవనెత్తటంతో పాటు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ లో రిజర్వేషన్లకు సంబంధించి ప్రైవేట్ బిల్లు కూడా పెట్టాలని డిమాండ్ చేసినారు. రిజర్వేషన్లతో పాటు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన అన్ని హామీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి అలాగే సంచార జాతుల



కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి లేఖలో విజ్ఞప్తి చేసినారు. బీహార్ ఎన్నికలలో ఈబీసీ ఓట్లతో బిజెపి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీసీల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాయి. కాబట్టి స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పనకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి రిజర్వేషన్లు సాధించాలని సాధన కమిటీ నాయకులు అభిప్రాయపడినారు. రిజర్వేషన్ల సాధనకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేయటం ద్వారా రిజర్వేషన్లు సాధించగలుగుతామని అభిప్రాయపడినారు. చట్టబద్ధమైన రిజర్వేషన్లు సాధించకుండా స్థానిక సంస్థలలో బీసీలకి పార్టీ పరమైన రిజర్వేషన్లు ఇస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయటమంటే మరొకసారి బీసీలను మోసం చేసినట్లుగానే భావించ వలసి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు దారబోయిన సతీష్, నూతన కంటి ఆనందం, బుట్టి శ్యామ్ యాదవ్, ఎదునూరి రాజమోళి, సోమిడి అంజన్ రావు, చిన్నాల యశ్వంత్ యాదవ్, డాక్టర్ పాలడుగుల సురేందర్, దాడబోయిన శ్రీనివాస్, డాక్టర్ రమేష్, కేడల ప్రసాద్, ధర్మపురి రామారావు, వేణు చారి, వినయ్ చారి, డేనియల్, కుమార్ గాడ్గే, విజయ్ కుమార్, కృష్ణ కుమార్ మల్లేశం, అనిల్, వంగపండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## తిరుపతి, శ్రీశైలం లకు ఏసీ రాజధాని బస్సు

### ప్రారంభించిన వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను



*నవంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:వరంగల్ రీజియన్ ప్రయాణికులకు ఆర్టీసీ శుభవార్త తెలియజేసింది. తిరుపతి మరియు శ్రీశైలం పుణ్యక్షేత్రాలకు హనువకొండ నుండి తేదీ 17 నవంబర్ 2025 నుండి ఏసి రాజధాని నూతన సర్వీసులు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను సోమవారం ప్రారంభించారు. ప్రతిరోజు ఏసి రాజధాని సర్వీసు హనుమకొండ నుండి శ్రీశైలం కు ఉదయం 9 గంటలకు బయలుదేరి సాయంత్రం 6 గంటలకు చేరుకుంటుందని అన్నారు. హనుమకొండ నుండి శ్రీశైలంకి టికెట్ చార్జి 1050 రూపాయలు , ఎల్ బి నగర్ నుండి శ్రీశైలం వరకు 680 రూపాయలు టికెట్ ఛార్జ్ ఉంటుంది అని అన్నారు. అలాగే హనుమకొండ నుండి తిరుపతికి రాజధాని ఏసి సర్వీసు ఉదయం 8 గంటల 40 నిమిషములకు బయలుదేరి రాత్రి 11 గంటల 10 నిమిషములకు చేరుకుంటుంది అని అన్నారు. హనుమకొండ నుండి తిరుపతికి టికెట్ చార్జి 1720 రూపాయలు, హైదరాబాదు నుండి తిరుపతికి 1240 రూపాయలు టికెట్ చార్జి. ఈ అవకాశాన్ని ప్రయాణికులందరూ సద్వినియోగం చేసుకొని సురక్షి తముగా సుఖవంతముగా శుభప్రదముగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసి పుణ్యక్షేత్ర దర్శనం చేసుకోవాలని రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ బస్టాండ్ ఏటీఎం మల్లేశం, వరంగల్ 1 డిపో మేనేజర్ పి. అర్పిత, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, ఎం.ఎఫ్ అమల, సెక్యూరిటీ హెడ్ గాడ్స్ బాసాని రవి, ఎస్.ఎన్. రావు, డిఐ స్వామి, ఆర్టీసీ సిబ్బంది, తిరుపతి, శ్రీశైలం లకు వెళ్లే ప్రయాణికులు పాల్గొన్నారు.

## చదువుకున్న పాఠశాల కోసం పూర్వ విద్యార్థుల ఆరాటం

### సిఎస్ఐ పాఠశాల అభివృద్ధి కోసం ఆడహాక్ కమిటీ ఎన్నిక

### పాఠశాల పూర్వ విద్యార్థుల కృషిని అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ రమాజ్యోతి

*పరకాల నవంబర్ 17 (ప్రభాత వార్త)*

చదువుకున్న పాఠశాలను కాపాడుకోవడం కోసం పూర్వ విద్యార్థులంతా ముందుకు రావడం చాలా గర్వంగా ఉందని సీఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రమా జ్యోతి అన్నారు. సీఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం సిఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రమాజ్యోతి అధ్యక్షతన సోమవారం పూర్వ విద్యార్థులు సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం సిఎస్ఐ కరీంనగర్ అధ్యక్ష మండల మేనేజ్మెంట్ కు లోబడి పాఠశాల అభివృద్ధి కార్యచరణ రూపొందించడం కోసం పూర్వ విద్యార్థుల నుంచి తాత్కాలిక అడహాక్ కమిటీని వేయడం జరిగింది. అడ హాక్ కమిటీ చైర్మన్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుఎబ్బి, ముఖ్య సలహాదారులుగా కే. జె థామస్,( రిటైర్డ్ హెచ్ఎం ) ఓ. చంద్రశేఖర్ ( పి జి హెచ్ ఎం ) ఎం. జేమ్స్ ను, సి ఎస్ ఐ కరీంనగర్ అధ్యక్ష మండల మేనేజ్మెంట్కు ఎక్స్ అఫీషి యో ( ప్రత్యేక హోదా )గా పరిగణంలోకి తీసుకుంటూ ఆడహాక్ కమిటీ కన్వీనర్ గా ఒంటేరు ప్రభాకర్, కోకన్వీనర్ గా కాజీపేట రవీందర్, సెక్రటరీగా చొల్లేటి సునేందర్, కోశాధికారిగా బి. అశోక్, సలహాదారుడుగా ఒంటేరు చక్రి, కన్స్ట్రక్షన్స్ కన్వీనర్స్ గా బొచ్చు కళ్యాణ్, పాలకుర్తి తిరుపతిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ ఒంటేరు ప్రభాకర్ మాట్లాడుతూ 1948 సంవత్సరంలో స్థాపించి 77 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు విద్యా ద్వారా తోడ్పాటు అందించిన సీఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల పూర్వవైభవమే పూర్వ విద్యార్థులు కృషి చేయాలని ఐక్యతగా స్వచ్ఛందంగా ముందుకు రావడం జరిగింది అన్నారు. 2026 27 విద్యా సంవత్సరంలోపు సి ఎస్ ఐ మిషన్ ఉన్నత పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కార్యచరణ రూపొందించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. పాఠశాల అభివృద్ధికి నిధుల సేకరణ జరగాలంటే ప్రతి ఎస్ఎస్సి బ్యాచ్ వారందరినీ వాట్సప్ గ్రూపులో యాడ్ చేస్తూ.. కమిటీ తీసుకున్న నిర్ణయాలను.. పనులను తెలియజేస్తూ నిధులను సేకరించడం జరుగుతుందన్నారు. ఆయా నిధులను బ్యాంకు అకౌంట్ తీసి అందులో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి సి ఎస్ ఐ పూర్వ విద్యార్థులు ఎక్కడ ఉన్నా.. ఎంతటి హోదాలో ఉన్న పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వచ్చే నెల డిసెంబర్ 7న 11 గంటలకు అడహాక్ కమిటీ సమావేశమై పాఠశాల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులపై కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పాఠశాల పూర్వ విద్యార్థులు బొచ్చు అనంతరావు, ఒంటేరు మధు, బొచ్చు శ్రీనివాస్, పాస్టర్ బొచ్చు ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రోజు వంద టన్నుల తడి చెత్త సేకరణ లక్ష్యం

**నగరంలో 5 ప్రాంతాల్లో యూనిట్ ల ఏర్పాటు**

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**



వరంగల్ సిటీ నవంబర్ 17 ప్రభాతవార్త

నగరంలో ప్రతి రోజు వెలువడే 100 టన్నుల తడి చెత్త సేకరణ లక్ష్యంగా శానిటేషన్ సిబ్బంది పని చేయాల్సిన అవసరం ఉందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. సోమవారం హన్మకొండ బాల సముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వర్మీ.కంపోస్ట్ యూనిట్ లో బయో మిథనైజేషన్ ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన ట్రయల్ రన్ ను సోమవారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరానికి సంబంధించి సానిటేషన్ విధానంలో సుస్థిరమైన మార్పును తీసుకు రావడానికి ఐదు బయో కంపోస్టు యూనిట్ల ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగంగా స్థాపిత యూనిట్ పనితీరు పరిశీలనలు భాగంగా ట్రయల్ రన్ ను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మిగతా నాలుగు యూనిట్ లు భీమారం, వాటర్ ట్యాంక్, నయీమ్ నగర్ ఓల్డ్ మార్కెట్, దేశాయి పేట ఫిల్టర్ బెడ్, కీర్తి నగర్ లో ఓపెన్ ప్లేస్ పోతన నగర్ లో లాండ్రోమార్ట్ పక్కన గల స్థలం ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మిగతా నాలుగు చోట్ల ఏర్పాటు చేస్తున్న యూనిట్ లకు తడి చెత్తను అందజేసేలా చూడడం తడి చెత్త సేకరణకు ప్రత్యేకంగా స్వచ్ఛ ఆటోకు ఒక బిన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా తడి చెత్తను అందించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తూ తడి పొడి చెత్తను వేరుగా అందించేలా చూడాలని, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) వారి సహకారంతో ప్రతి ఆటోకు ఒక వాలంటీర్ ను జత చేసి కంపోస్టు యూనిట్లు, బయోమిథనైజేషన్ ప్లాంట్ లు స్థిరీకరించబడి రాంపూర్ డంప్ యార్డ్ కు జీరో వేస్ట్ వెళ్ళడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతిరోజు దాదాపు 100 మెట్రిక్ టన్నుల తడి చెత్తను అందించవలసి ఉంటుందని వీటివల్ల కార్పొరేషన్ పర్యావరణ సహిత, ప్లాస్టిక్ రహిత కార్పొరేషన్ గా రూపాంతరం చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.హెచ్.ఓ డా.రాజారెడ్డి, ఈ.ఈ మహేందర్, ఎ.ఈ సంతోష్, సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

భీమదేవరపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త:



జిల్లాస్థాయి బాల బాలికల కబడ్డీ క్రీడాకారుల ఎంపిక నిర్వహించడం జరుగుతుందని జోన్ చైర్మన్ మాచర్ల కుమారస్వామి గౌడ్ తెలిపారు. సోమవారం రోజున జూన్ చైర్మన్ మాట్లాడుతూ కొత్తకొండ ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెల 19న మధ్యాహ్నం 3 గంటలకు క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని ప్రతి క్రీడాకారుడు ఆధార్ కార్డు, టెన్త్ క్లాస్ ప్రగతి పత్రం, 2006, జనవరి 1 తర్వాత క్రీడాకారులు జన్మించి ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన బాల బాలికలు వీలే ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగణంలో పాల్గొంటారని తెలిపారు.

## ప్రజల్ని పీడిస్తున్న మూఢనమ్మకాలు

భీమదేవరపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త:



ప్రధాన రహదారులపై మూఢనమ్మకాలతో ప్రజలను పీడిస్తున్నారు. భీమదేవరపల్లి ,వంగర కూడలి వద్ద పసుపు, కుంకుమ ,పసుపు అన్నం, కొబ్బరికాయ, నిమ్మకాయలు, కోడిగుడ్లు, రోడ్డు మధ్యలో ప్రత్యక్షమయ్యా యి. మాజీ ప్రధాని పివి స్వగ్రామానికి చికిత్స కోసం నిత్యం ప్రజలు వెళ్లడం, మండల కేంద్రానికి సమస్యల పరిష్కారానికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో మూడు దారులు కలిసి కూడలిని ఎన్నుకుంటారు. పోలీస్ సిబ్బంది కళాకారులతో ప్రజలకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించిన వ్యర్థప్రాయాసి అయింది అనడానికి నిదర్శనం. ప్రభుత్వ ఉద్యోగాలు తీసుకుని కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రజల్లో మూఢనమ్మకాలు ఏర్పరిచి భయభ్రాంతులకు గురి చేస్తున్నా దందా గాళ్లను పట్టుకోగలరని మరోసారి ఇట్లాంటి దుర్ఘటనలు జరగకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉపముఖ్యమంత్రిని కలిసిన కేయు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 17 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ అధ్యాపకులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి సోమవారం ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిసి కాకతీయ విశ్వవిద్యాలయానికి పెండింగ్‌లో ఉన్న పెన్షన్ నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో కుర్రా అధ్యక్షులు ప్రొఫెసర్ ఏ.సదానందం మాట్లాడుతూ ఇటీవలి ఆర్థికశాఖ ఆదేశాల ప్రకారం విశ్వవిద్యాలయాలు జీతాలు పెన్షన్‌లకు వేర్వేరు బిల్లులు పంపాలని సూచించారు. దాని ఫలితంగా జీతాల బిల్లులు క్లియర్ అవుతున్నప్పటికీ, పెన్షన్ బిల్లులు గతకొన్ని నెలలుగా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇప్పటికే పరిమిత వనరులతో నడుస్తున్న విశ్వవిద్యాలయంపై అదనపు భారం పడుతుందన్నారు. ఆర్థికమంత్రి సమస్యను శ్రద్ధగావిని పరిస్థితి యొక్క తీవ్రతను పూర్తిగా అర్థంచేసుకుని ప్రతినిధి బృందానికి ఆందోళన అవసరం లేదని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ అకౌంటింగ్ నిబంధనల ప్రకారం జీతం బడ్జెట్‌లో పెన్షన్ కూడా అంతర్భాగమే అని అసోసియేషన్ ఇచ్చిన వివరణను మంత్రి అంగీకరించారని కుర్రా మంత్రి అవగాహన కు సానుకూల స్పందనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కీలకమైన సమావేశం జరిగేందుకు ప్రత్యేకంగా ముందడుగు వేసిన ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి కి అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమస్య త్వరితగతిన పరిష్కారమై, కాకతీయ విశ్వవిద్యాలయానికి పెన్షన్ నిధులు క్రమం తప్పకుండా విడుదల అవుతాయని మేము ఆశిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ఎం.ఎర్రగట్టు స్వామి, ప్రొఫెసర్ వి.రవీందర్, ప్రొఫెసర్ జి.వీరన్న, ప్రొ.కూరపాటి వెంకటనారాయణ ప్రొఫెసర్ రామరెడ్డి పాల్గొన్నారు.

## కేయూలో కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 17 ప్రభాతవార్త :

గ్రంథాలయం వారోత్సవాలలో 4వ రోజులో భాగంగా సోమవారం కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీలో పుస్తక ప్రదర్శనను కేయూ ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్. రమణ ప్రారంభించారు. కేయూ హాస్టల్స్ డైరెక్టర్ ఆచార్య ఎల్పి రాజ్‌కుమార్ విద్యార్థులకు వ్యక్తిత్వ నిర్మాణంపై అవగాహన కల్పించారు. పోటీ ప్రపంచంలో నిలబడాలంటే ఎప్పటికప్పుడు మారుతున్న అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకుని దాని పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. మరో అతిథి ప్రొ. భారవిశర్మ మాట్లాడుతూ పోటీపరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఇంచార్జ్ పి.ఇసాక్ ప్రభాకర్, టి.జావెద్, టి.రమేష్, జి.శ్రీనివాస్, ఎన్. చంద్రమోహన్, పి.ఇందిర, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సమస్యలపై కేయూ జేఏసీ పోరాటం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 17 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యల పరిష్కారంకోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించడం కోసం కాకతీయ యూనివర్సిటీ నూతన విద్యార్థి జేఏసీ నాయకులు ప్రకటించారు. కేయూ జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజ్, వైస్ చైర్మన్ కేతపాక ప్రసాద్, కన్వీనర్ కందికొండ తిరుపతి, కో కన్వీనర్ అల్లం విజయ్, ప్రధానకార్యదర్శి బోస్కొ నాగరాజ్, కార్యదర్శి జనగాం రాజారాం, కోశాధికారి రేగుల నరేష్, సహాయ కార్యదర్శి సూర్యకిరణ్, జాయింట్ ట్రెజరర్ చింత ఆంజనేయులు, కమిటీ సభ్యులుగా పోతర్ల మహేష్, జేడీ సుమన్, బానోత్ రాజకుమార్, శ్రీదేవి, స్రవంతిలను ఎన్నుకున్నారు. కొంతమంది యూనివర్సిటీతో సంబంధంలేని వారు యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చే విధంగా ప్రైవేటు, విద్యాసంస్థలు హాస్టల్ దగ్గర యూనివర్సిటీ జేఏసీ, విద్యార్థి సంఘాల నాయకులమని చెప్పుకుంటూ, దందాలు చేస్తూ చందాలు వసూలు చేస్తున్నారని, అలాంటి వారిని ఎవరు నమ్మకూడదని, అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు తెలిపారు.

## ఎర్రగట్టుగుట్ట దేవస్థాన భూమిని కాపాడాలి

హసన్ పర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త.



హసన్ పర్తి మండల కేంద్రంలో వందల ఏళ్లుగా నిర్వహించబడుతున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతర అందరికీ తెలిసిందే, దేవస్థాన ప్రాంగణంలో ఉన్నటువంటి ఖాళీ స్థలంపై కబ్జాకోరుల కన్ను పడింది. గుట్టతో కలిపి సర్వేనెంబర్ 127 ప్రభుత్వ భూమిగా వందల ఏళ్ల రికార్డు ఉన్నప్పటికీ, కొంతమంది సర్వే నంబర్ ను మార్చి అది 137 అని పత్రాలు పుట్టించి వీసం విజేందర్ రెడ్డి అనే వ్యక్తి తవ్వకాలు చేపడుతున్న విషయాన్ని తెలుసుకున్న దేవస్థాన పాలకమండలి సభ్యులు అడ్డుకొని అతడిని పంపించడం జరిగింది. అంతేకాకుండా మరెవరు కూడా కబ్జా ప్రయత్నాలు చేయకుండా సోమవారం కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు దేవస్థానం కమిటీ చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి తెలిపాడు. దేవస్థాన భూమి కబ్జా కాకుండా కాపాడాలని వినతి పత్రాన్ని అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పాలకమండలి సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ సభ్యులు కనపర్తి కిరణ్ , పుల్ల రవీందర్ ,జన్ను రవీందర్, కోడెల మురళి, తాళ్ల మధు తదితరులు ఉన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

**రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు**

వరంగల్ సిటీ నవంబర్ 17 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు అన్నారు.ఈ నెల నవంబర్ 26న దేశ వ్యాప్తంగా జరుగు మండల కేంద్రాల ముందు ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని వరంగల్ ఏసి రెడ్డి నగర్, కుసుమ రఘునాథ్ భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈసంపల్లి బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వము ప్రజలను మద్యం మత్తులో ముంచి ప్రజల ఆస్తులను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతుందని అన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యాసంస్థలు దవాఖానాలు అసౌకర్యాలతో ఉన్నాయని ప్రజలకు సరైన సేవలు అందించలేకపోతున్న పరిస్థితి నెలకొంది అన్నారు. డాక్టర్ సోమనాథ్ కమిషన్ సిఫారసుల కనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు చట్టం తీసుకురాకుండా రైతాంగాన్ని దగా చేస్తుంది అన్నారు.అసంఘటిత కార్మికుల బీమా రంగాన్ని ప్రైవేటు వ్యక్తులకు కాంట్రాక్ట్ ఇవ్వడంతో కార్మికులను తీవ్రంగా దోపిడీ చేస్తున్నారు .ఈ వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరుగే ధర్నాలను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్,వీరవాని శంకరయ్య ,ఇస్మాయిల్, దుర్గయ్య, పశాంత్,ఉసిల్ల కుమార్,ఉదయ్,జ్యోతి, పాల్గొన్నారు.

# అర్జీదారుల దరఖాస్తులు పెండింగ్‌లేకుండా చూడాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : గ్రీవెన్స్ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు.



సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రజల దరఖాస్తులను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ స్వీకరించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీపెట్టుకున్న వారికి తగుసమాచారం అందించాలన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో 39దరఖాస్తులను ప్రజలనుంచి స్వీకరించినట్లు తెలిపారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు, మండల స్పెషల్ అధికారులు నిరంతరం సందర్శించి పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవోలు, కలెక్టరేట్ ఏఓ, అన్నిశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధుల చట్టాలు - ఆరోగ్యాలపై అవగాహన

జనగామ టౌన్, నవంబరు 17 ప్రభాతవార్త : మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో




రుద్రమదేవి దేవి వృద్ధాశ్రమంలో వృద్ధుల చట్టాలు, ఆరోగ్యంతోపాటు చురుకైన వృద్ధాప్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.కోదండరాములు, కేథరిన్ వారు వృద్ధులపై వృద్ధుల చట్టాలపై, ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యంపట్ల వృద్ధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. కోదండ రాములు, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు క్యాథరిన్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ సిద్ధి మల్లయ్య, మల్లారెడ్డి, రామస్వామి, రాజయ్య, బిక్షపతి, రామచంద్రం, సీడీపీఓ, సత్యవతి, సూపర్‌వైజర్ స్వాతి, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ రాజు, వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు, సిబ్బంది, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపికైన రామకృష్ణ పాఠశాల విద్యార్థులు

బచ్చన్నపేట, నవంబరు 17 ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి కబడ్డీకి రామకృష్ణ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ కరికే ఊర్మిళ ప్రసాద్‌బాబు, ప్రిన్సిపాల్ నిమ్మ రాంరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం స్టేషన్‌ఘనపూర్‌లో జరిగిన జనగామ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో జూనియర్ విభాగంలో బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన శ్రీ రామకృష్ణ విద్యాలయం ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు కటకం లక్ష్మీప్రసన్న, ఇజ్జగిరి దీక్షిత, ఎండీ.సమీర్, దాచేపల్లి సృజల్ డిసెంబర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ కరికే ఊర్మిళ ప్రసాద్ బాబు, ప్రిన్సిపాల్ నిమ్మ రాంరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల క్రీడ ఉపాధ్యాయురాలు పిన్న మౌనిక, ఉపాధ్యాయులు వేములవాడ భాస్కర్ పాల్గొన్నారు.



## చెట్లు నరికివేతపై ఫిర్యాదు

బచ్చన్నపేట, నవంబరు 17 ప్రభాతవార్త : బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో పట్టా భూమిలో



అక్రమంగా చెట్లునరికి వేశారని బాధిత రైతు పరిదే మల్లేశం బచ్చన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైతు మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం. పోచన్నపేట రెవెన్యూపరిధి పోచన్నపేట నుండి ఆలేరువైపు రహదారిని ఆనుకొని పక్కనేగల పట్టాభూమిలో పెంచుకున్న చింతచెట్లు, చిలకాం చెట్లులను తాము ఊరిలో లేని సమయంలో అక్రమంగా జెసిబి సహాయంతో నా పక్కనే భూమి గల రైతు నరికి వేయడం జరిగిందన్నారు. కొన్నేళ్లుగా పెంచుకున్న చెట్లను అక్రమంగా నరికివేయడం పై స్థానిక పోలీస్‌స్టేషన్ లోను ఎస్సైకి , రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు, బాధిత రైతు మల్లేశం వెల్లడించారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందచేత

తరిగొప్పుల, నవంబరు 17 ప్రభాతవార్త : తరిగొప్పుల మండలపరిధి అబ్దుల్‌నాగారం గ్రామ నిరుపేద గీతకార్మిక సామాజికవర్గానికి చెందిన మూల అజెందర్‌గౌడ్‌కు అనారోగ్య రీత్యా శస్త్రచికిత్స అవసరంకాగా, స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం



తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ వెంటనే బీసీ సంక్షేమ, రవాణశాఖ మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఒకలక్ష పదివేలరూపాయలు ఎల్ఓసి మంజూరు చేయించారు. అట్టి మంజూరు పత్రాన్ని బాధిత కుటుంబీకులకు నాగపురి కిరణ్‌కుమార్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు ఆపదలో ఆదుకున్న సీఎంతోపాటు మంత్రి పొన్నం ప్రభాకర్, నాగపూరి కిరణ్ కుమార్, పార్టీ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కావటి సుధాకర్, ఉపాధ్యక్షుడు నీలరాజు, పండుగరాజు, ఉదయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్ వ్యక్తులపై కేసునమోదు

బచ్చన్నపేట, నవంబరు 17 ప్రభాతవార్త : రాజస్థాన్‌కు చెందిన హోటల్ వ్యక్తులు గ్రామంలోని మరో హోటల్‌పై దాడికి పాల్పడిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో చోటుచేసుకుంది.. పోచన్నపేట గ్రామానికి చెందిన డి.రాణి కొంతకాలంగా నడిపిన హోటల్‌ను చంపారామ్ అనే వ్యక్తికి అద్దెకు ఇవ్వగా తమ హోటల్ గిరాకి అక్కడకి వెళ్తున్నారనే అక్కసుతో, గతంలో నుండి నడుపుతున్న రాజస్థాన్ బాలాజీ స్వీట్ హౌస్ హోటల్‌కు చెందిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. చంపారామ్ హోటల్‌లో విలువైన వస్తువులు ధ్వంసం చేయడంతో పాటు వారిపై దాడికి పాల్పడ్డారు. జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా రాజస్థాన్ హోటల్‌కు చెందిన రాము గుజార్ దులాడితో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్‌కే.హమీద్ తెలిపారు.







## నిడిగొండ లో చాళుక్యుల జైనమన దీప కార్తీక దీపోత్సవం

రఘునాథ్ పల్లి నవంబర్ 17 : కార్తీకమాస సోమవారం సందర్భంగా మండలంలోని నిడిగొండ



గ్రామంలోని శివాలయం సమీపంలో గల కళ్యాణి చాళుక్యుల కాలం నాటి జైన మాన దీప స్తంబ వైభవం అందరికి అందించడానికి గ్రామంలోని యువకులు, పంవితులు, చిన్నారులు,భక్తుల తోడ్పాటుతో దీపారాధన చేయడం జరిగింది.ఎన్నో ఏళ్ళుగా దీప వెలుగులను నోచుకొని దీప స్తంభానికి ఈనాడు మరల ఆచారిత్రక కాంతుల దీప్తితో దర్శించే అవకాశం కలిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## గుట్టలను ధ్వంసంచేస్తూ దొరికిన హిటాచీ టిప్పర్లను సీజ్‌చేయాలి

రఘునాథపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త : రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో కొన్ని రోజులుగా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కాంట్రాక్టర్లు మట్టి తొవ్వుకుంటూ హిటాచి టిప్పర్లతో మట్టిని అమ్ముకోవడం జరుగుతుంది. ఈ విషయంపై రఘునాథపల్లి తహసిల్దార్ ఫణికిషోర్‌కు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం అందించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ మండల నాయకులు పొదల నాగరాజు మాట్లాడుతూ ఆదివారం మండలంలోని అశ్వరావుపల్లి శివారులోని ఎర్రబోడు గుట్ట సర్వేనెంబర్ 241 (ప్రభుత్వ భూమి)లోనుండి కొద్ది రోజులుగా ప్రభుత్వఅధికారుల అండదండలతో హిటాచితో టిప్పర్లుపెట్టి అక్రమంగా మట్టి తరలిస్తూ మండలంలోని వివిధ గ్రామాల్లో హైవేకు ఆనుకుని ఉన్న వెంచర్లలో పోసుకుంటూ డబ్బులు సంపాదించుకుంటున్నారని, దీనిపై సంబంధిత అధికారులు చొరవ చేసుకుని గుట్టలను పర్యావరణాన్ని జంతువులను పక్షులను కాపాడాలని ఎమ్మార్వో ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే హిటాచి టిప్పర్లను సీజ్‌చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాసాని పుల్లయ్య, కడారి ఆంజనేయులు, కడారి ఐలయ్య, పొదల లవకుమార్, మీసరగండ్ల నరసయ్య, కుమారు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరస్వామికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేకపూజలు

బచ్చన్నపేట, నవంబరు 17 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోనిప్రముఖ శైవక్షేత్రాలలో కొడవటూరు సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి భూపతిరెడ్డి ప్రతిమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం చివరి సోమవారం పురస్కరించుకొని కొడవటూరు సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ప్రతిమని కొడ్వటూరు సిద్దేశ్వరదేవస్థానం ఈవో చిందంవంశీ, చైర్మన్ వంగాల సింది మంగ్యా దవ్వార్ఘ ంగా



ఆహ్వానించి సన్మానించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కొడ్వటూరు సిద్దేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక ఆవిష్కరణ సభను జయప్రదం చేయండి

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ సందర్భంగా కామ్రేడ్ సిపి రెడ్డి రాసి ఏరిన రచనలు అనే పుస్తకా ఆవిష్కరణను విజయవంతం చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. సోమవారం నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్ర పుల్లారెడ్డి భారత విప్లవోద్యమంలో చేసిన కృషి గొప్పదని, ఈ దేశ చరిత్రలో విప్లవోద్యమాన్ని బలోపేతం చేయటంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఈ వ్యవస్థ మార్పు కోసం భారత విప్లవోద్యమాన్ని అభివృద్ధి చేయడానికి ప్రపంచంలో వివిధ దేశాల పోరాట చరిత్రలను



అధ్యయనం చేసి, రచనలు చేసి ప్రతిఘటన పోరాట రూపశిల్పిగా, మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతకర్తగా పేరు ప్రఖ్యాతలు పొందాడన్నారు. భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయటానికి సిపిరెడ్డి తన కాలమంతా కృషి చేశాడన్నారు. ఆయన నుండి మనం నేర్చుకోవాలని ఆయన ప్రబోధించిన లోతైన సిద్ధాంత అవగాహనను ఆయన సహసోపేతమైన ఆచరణ మనం నేర్చుకోవాలన్నారు. చంద్ర పుల్లారెడ్డి ప్రతిఘటన పోరాట రూపశిల్పి, గొప్ప విజ్ఞానవేత్త, మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతకర్త ప్రజల్ని ఆకట్టుకునే మంచి రచయిత, ఉద్యమ నిర్మాత, దేశమంతా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన మహా విప్లవోద్యమ నేత సిద్ధాంతం, ఆచరణ, క్యాడర్, లీడర్ అన్ని మేళవించుకున్న గొప్ప మేధావి కామ్రేడ్ పుల్లారెడ్డి అని అన్నారు. దేశంలో (ఎంఎల్) పార్టీలను ఐక్యం చేయడానికి ఎనలేని కృషి చేస్తూ అమరత్వం చెందాడని, ఆయన ఆశయాల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పిడిఎస్యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ఐ ఎఫ్ టి యు నర్సంపేట డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కుమార్, గొర్రె ప్రదీప్, ఐఎఫ్టియు డివిజన్ నాయకులు అశోక్, పివైఎల్ జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటస్వామి, ఉపాధ్యక్షులు భోగి సారంగపాణి, నాయకులు కొంపెల్లి సాంబన్న, భద్రాజి, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నర్సంపేట ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ముత్తోజిపేట, రాజుపేట, మాదన్నపేట, నాగుర్లపల్లి, మధిర, భాంజీపేట, మహేశ్వరం, కమ్మపల్లి, సర్వాపురం, సెంటర్లని ప్రారంభించారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ బొబ్బల రమణా రెడ్డి మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి 2389, సీ గ్రేడ్ ధాన్యానికి 2369/ ప్రభుత్వ మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, సన్న ధాన్యానికి 500 బోనస్ కూడా వర్తిస్తుందన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, ఏఈఓ లు వినేకర్, హబీద్ ఉస్సేన్, అశోక్, సంధ్య, వైస్ చైర్మన్ మేరుగు శ్రీనివాస్, డైరెక్టర్లు పాల్వాయి రాము, దొంగల వెంకటమ్మ, బానోతు లక్ష్మణ్, మొరాల మోహన్ రెడ్డి, బైరి జనార్దన్ రెడ్డి , గుజ్జుల మాధవ రెడ్డి , పెసరు సాంబరాజ్యం, మిట్టగడుపుల సుప్రజ , దర్గూరి తిరుపతి, దామెర రవీందర్ , సీఈఓ రాజు సెంటర్ ఇంచార్జులు, సంఘ సిబ్బంది మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ లు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



పట్టణంలోని 3వ అంగన్వాడి సెంటర్ రాంనగర్‌లో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా నర్సంపేట ప్రాజెక్టు సిడిపిఓ మధురిమ హాజరై మాట్లాడుతూ వృద్ధాప్యం అనేది శరీరానికి కానీ మనసుకు కాదని మీరు ఇప్పుడు కూడా ఇంత యాక్టీవ్‌గా ఆరోగ్యంగా ఉన్నారంటే మంచి ఆహారం తీసుకోవడం వల్లనన్నారు. మీ కుటుంబ సభ్యుల నుండి ఎలాంటి ఇబ్బందులు కానీ వచ్చినప్పుడు మా అంగన్వాడి టీచర్ మా డిపార్ట్మెంట్ ఎల్లవేళలా మీకు సర్వీస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ మేడం రమాదేవి, అంగన్వాడి టీచర్లు బత్తిని శిరీష, గొర్రె రాధ, ఆయమ్మ, చంద్రకళ, మనిత, తల్లులు, యువకులు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు చైతన్యవంతమై ఉద్యమించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడి సోమన్న అన్నారు. ఈ నెల 15న నల్లగొండ పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో కోడి సోమన్నను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పాలకవర్గాల వ్యవసాయ వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుక పోయింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక నిరంకుశ వ్యవసాయ నల్లచట్టాలనుచేస్తే, ‾ ౦ైతాంగ ఆందోళనతో దాన్ని రద్దుచేస్తున్నట్లుగా ప్రకటించారు. అయినా ఆ నల్ల చట్టాలనబడేకత్తిరైతాంగం మెడపై వేలాడుతూనే ఉన్నది. దీనికి తోడు భారతవ్యవసాయ రంగంలోకి బహుళజాతి సంస్థలకు అనుమతిచ్చారని, ఆబహుళజాతి సంస్థలు వారు చెప్పిన, విదేశాలకు అవసరమైన పంటలనే పండించాలని రైతులపైఒత్తిడి తెస్తున్నారు అంటూ అదే జరిగితే దేశంలో వ్యవసాయరంగం నాశనం అవటం ఖాయం అన్నారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయఉపాధిహామీపథకాన్ని వ్యవసారంగానికి వర్తింపజేసి పని దినాలు ఎక్కువ పెంచడం వలన అటు రైతాంగానికి, ఇటు వ్యవసాయ కూలీలకు మేలు జరుగుతుందన్నారు. ప్రైవేట్రంగంనుంచివ్యవసాయ రంగాన్ని కాపాడాలన్నారు. అలాగే వ్యవసాయ రంగానికి, రైతాంగానికి సబ్సిడీ ఇవ్వాలన్నారు. వ్యవసాయ రంగాన్ని రక్షి ంచుకొనుటకు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం, అలాగేసంఘంఅభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తానని సోమన్న అన్నారు.

## రైతులకు బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలి

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త

రైతులకు బాకి ఉన్న బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ మండల ఇంచార్జి నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం బిఆర్ఎస్ రూరల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ఇన్చార్జి, మండల కన్వీనర్ కొమళ్ల గోపాల్ రెడ్డిలు మాట్లాడుతూ గత సిజన్ లో ప్రభుత్వం కొనుగోలు చేసిన వరి కి ఇంకా బోనస్ ఇవ్వకుండా రైతులకు మోసం చేస్తున్నారని వెంటనే రైతులకు బాకీ ఉన్న బోనస్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం బోనస్ ఇస్తాం అంటె నమ్మి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు విక్రయించారని రైతుల నమ్మకాన్ని వమ్ము చేయకుండ బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మోతే జై పాల్ రెడ్డి, ఈర్ల నర్సింహరాములు, కట్ల సుదర్శన్ రెడ్డి, మాంచిక నర్సయ్య, తాళ్ళపెల్లి రాం ప్రసాద్, బండారి రమేష్, మోటురీ రవి, కోడారీ రవి, కాడారీ కుమారస్వామి, అల్లి రవి, దూడల ప్రకాశ్ తదితరులు ఉన్నారు.



## నర్సంపేట వాసికి ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు

నర్సంపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో హంపశిరే ప్లాజా హోటల్ లకిడికపూల్ హైదరాబాదులో ఐసిఐ క్లబ్ ప్రెసిడెంట్ అకాడమీ, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్స్ సుమారు 300 మంది హాజరైనారు. ఈ కార్యక్రమానికి ఇంపాక్ట్ ఫౌండర్ మాస్టర్ మోటివేటర్, సైకాలజిస్ట్ డా. గంప నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నర్సంపేట నుండి ఐసిఐ చత్రపతి క్లబ్ ప్రెసిడెంట్ సదానందం బాపూజీ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు డాక్టర్ గంప నాగేశ్వరరావు చేతులమీదుగా తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ ఆఫ్ హానర్ గా ప్రముఖ సినీ నటులు డాక్టర్ ప్రదీప్, ఐసిఐ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ కె మాధవి, ఇంటర్నేషనల్ ఇంపాక్ట్ జనరల్ సెక్రెటరీ రామచంద్రుడు, నేషనల్ బాడీ మెంబర్స్ మోటివేషనల్ ట్రైనర్స్ పాల్గొన్నారు. ఐ సి ఐ నర్సంపేట క్లబ్ బెస్ట్ ప్రెసిడెంట్ గా అవార్డు నా క్లబ్ మెంబర్స్ అందరి సమిష్టి కృషి అని సదానందం బాపూజీ తెలిపారు ఐసీఐ చత్రపతి క్లబ్ ద్వారా ఇకముందు కూడా అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు: డిపిఎం దాసు

చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



ధాన్యం విక్రయంలో రైతులు మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని డిపిఎం దాసు అన్నారు. చెన్నారావుపేట మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు వినయోగించుకోవాలన్నారు. గ్రామాల్లో మాయమాటలు చెప్పే మధ్య దళారులను నమ్మకూడదన్నారు. ప్రభుత్వ కేంద్రాల్లోనే రైతుల ధాన్యానికి భద్రత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట శివానంద , ఏవో గోపాల్ రెడ్డి, ఆర్ఐ రఫీద్, సీఆర్పీలు భాగ్యలక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, కార్యదర్శి మాధవి, కోశాధికారి కవిత , బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి హరీష్, కుండే కుమార స్వామి, జోరు వీరయ్య, కందిక సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళలో కార్తీక సోమవారం సందర్భంగా గోమాతలకు పూజలు

**స్వామివారికి అభిషేకాలు**

**నాగాభరణంతో ప్రత్యేక అలంకరణ**

**కార్తీక చివరి సోమవారం**

**ఆలయానికి పోటెత్తిన భక్తులు**

భూపాలపల్లి(గణపురం), నవంబర్ 17, ప్రభాతవార్త



ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ గోశాల గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ, కార్తీక మాసాల్లో గోపూజ చేయడం ఆలయంలో ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా గోమాతను ప్రత్యేకంగా నూతన వస్త్రాలు పూలమాలలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో గణపేశ్వరునికి అభిషేక కార్యక్రమాలు కొనసాగాయి. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి దీప దానాలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.




## డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ రెన్యూవల్ ప్రత్యేక డ్రైవ్

భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

ఏరియా సింగరేణి మాజీ ఉద్యోగులు పెన్షనర్ల పెన్షన్, సిపిఆర్ఎంఎస్ రెన్యూవల్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి ప్రకటన లో తెలిపారు. పెన్షన్, సిపిఆర్ఎంఎస్ సౌకర్యాన్ని నిరంతరాయంగా పొందుటకు ప్రతి పెన్షనర్ తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (జీవన్ ప్రమాణ్)ను అందించాలని తెలిపారు. పెన్షనర్ల సౌకర్యార్థం, ఈ ప్రక్రియను సులభతరం చేసేందుకు, యాజమాన్యం రెండు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 19, 20వ తేదీల్లోస్థానిక సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నమోదు కొరకు వచ్చేవారు ఆధార్ కార్డ్, పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీ నంబర్, బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ ఫోన్ ఓటిపి కొరకు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

## వృద్ధులకు స్వెటర్స్ అందజేసిన కానిస్టేబుల్స్

భూపాలపల్లి రూరల్, నవంబర్ 17, ప్రభాతవార్త:



భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న కానిస్టేబుల్స్ కోడి మహేష్ యాదవ్, అనుమల సందీప్ అనాధాశ్రమంలో ఉంటున్న వృద్ధులకు 8 వేల విలువగల స్వెటర్స్ , దుప్పట్లు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అమృత వర్షిని వృద్ధాశ్రమ నిర్వాహకుడు శ్యామ్ మాట్లాడుతూ వృద్ధులు చలికి తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారని సరైన సమయంలో స్పందించి ఆశ్రమంలో ఉంటున్న 20 మంది వృద్ధులకు స్వేటర్స్ అందించడం మంచి నిర్ణయం అని వారిని ఈ సందర్భంగా అభినందించారు.

## జీవన గమనాన్ని మార్చుతున్న గ్రంథాలయాలు

మహబూబాబాద్ టౌన్,నవంబర్17,ప్రభాతవార్త:



మనిషి జీవన గమనాన్ని మార్చేశక్తి పౌర గ్రంథాలయాలకు ఉందని కవి, రచయిత సయ్యద్ ఖుర్షిద్ అన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడుతూ ఒక పుస్తకం వ్యక్తిని మారిస్తే, గ్రంథాలయం ఒక తరాన్నే ప్రభావితం చేస్తుందని అన్నారు. వివేకార్జన కొరకు, విజ్ఞాన తృష్ణతో జ్ఞానపిపాసతో మేధావులే కాకుండా సామాన్యులు కూడా నిత్యం ఎందరో గ్రంథాలయంలో అడుగు పెడుతున్నారన్నారు. గ్రంథాలయాలు కుంటుపడితే దీర్ఘకాలంలో తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని, గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో విద్య, పౌరగ్రంథాలయాలు రెండు కళ్ల వంటివని వీటిలో ఏది లేకపోయినా నష్టమే అన్నారు. అనంతరం గ్రంథాలయ పాలకులకు కవి సమ్మేళనం నిర్వహించారు. గూడ నరేందర్, రామనర్సయ్య, విజేందర్, రవి, వీరేందర్, భూలక్ష్మి, యాదమ్మ, ఉపేందర్‌రెడ్డి, శారధ, కవిత, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మెపా ఆధ్వర్యంలో క్రీడాకారినికి ఘన సన్మానం

చెన్నారావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామంలో క్రీడాకారిని చెట్టబోయిన సౌజన్యను మెపా ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. గత నెలలో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ జూడో ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ ఫర్ ఉమెన్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో సౌజన్య ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయికి ఎంపికయింది. ఈ మేరకు మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ గ్రామానికి వెళ్లి అభినందించి సన్మానించారు. అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ చదువే ప్రపంచం అనుకునే ఈ రోజుల్లో ఒక పేద కుటుంబానికి చెందిన సౌజన్య రాష్ట్ర స్థాయిలో జూడో లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక అవడం పలువురికి ఆదర్శం అని కొనియాడీ ముందుండి ప్రోత్సహించిన బాబాయి చెట్టబోయిన శ్రీనివాస్ ను, తల్లి తండ్రులు :నరసింహం స్వామి యశోద ముదిరాజ్ లను సత్కరించారు.అనంతరం నూతన గృహప్రవేశం చేసిన మెపా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు చెట్టబోయిన శ్రీనివాస్ అనూష ముదిరాజ్ దంపతులకు పెద్దమ్మ తల్లి చిత్రపటం బహూకరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి మహేష్ ముదిరాజ్, సౌజన్య తల్లి తండ్రులు నరసింహస్వామి,యశోద, వరంగల్ జిల్లా మెపా ఉపాధ్యక్షులు చెట్టబోయిన శ్రీనివాస్ అనూష, చెన్నరావుపేట మెపా నాయకులు రొడ్డ కుమారస్వామి,వాకిటి స్వామి,చంద్రకళ,ప్రదీప్, లక్ష్మీ,శివ,స్వాతి,హంస వెంకట్ నారాయణ,రఘున, మంద బిక్షపతి ముదిరాజ్ లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

దుగ్గొండి, నవంబర్ 17, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పోనకల్ గ్రామానికి చెందిన డ్యాగల కుమారస్వామి కుటుంబ సభ్యులను పీఆర్ ముదిరాజ్ సేవా సమితి మండల అధ్యక్షులు జటబోయిన రాజేందర్, గ్రామ పెద్దమనిషి లక్కముదిరాజ్‌లు పరామర్శించి ఒక క్వింటా బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి తిరుపతి, మాజజీ ఎంపిటిసి బండి జగన్, జటబోయిన రాజేందర్, ఎలబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఇంచార్జ్ ఏడిఈ గా దాసరి శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

చిట్యాల, నవంబర్ 17 ప్రభాతవార్త:



ట్రాన్స్ కో చిట్యాల ఇన్ ఛార్జ్ ఏడిఈ గా దాసరి శ్రీనివాస్ కు ప్రమోషన్ ఇస్తూ ట్రాన్స్ కో జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం దాసరి శ్రీనివాస్ చిట్యాల మండల ఏ డి ఈ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా టేకుమట్ల ఏఈ ప్రమోద్ , టేకుమట్ల, చిట్యాల మండలాల సబ్ ఇంజనీర్లు శ్రీనివాస్, సుమంత్, వెంకటేశ్వర్లు కార్యాలయ సిబ్బంది బొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏడిఈ శ్రీనివాస్ మాట్లాడుతూ చిట్యాల మండలంలో 1993 డిసెంబర్ 1న తాను ఉద్యోగంలో చేరి చిట్యాల లో లైన్ మెన్ గా సుదీర్ఘ కాలం పాటు పనిచేసినట్లు చెప్పారు. అనంతరం జిల్లా కార్యాలయంలో పనిచేసినట్లు పేర్కొన్నారు. ప్రమోషన్ పై చిట్యాల ఏడీఈ గా అవకాశం లభించిందని చెప్పారు. మండలంలో ఉన్న విద్యుత్తు సమస్యల పరిష్కారం కోసం ప్రజల సహకారంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఇంచార్జ్ ఏడిఈ దాసరి శ్రీనివాస్ తెలిపారు.

## అంధకారమును తెంచే దీపాలు పుస్తకాలు

భూపాలపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి నందు కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ యొక్క కార్యక్రమము జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ కోట రాజబాబు అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలవేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల మరణించిన తెలంగాణ కవి అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూర్చాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని, అంధకారమును తెంచే దీపాలు పుస్తకాలు అని ,పుస్తక పఠనం ద్వారా జ్ఞాపక శక్తి పెరుగుతుంది. మేదో సంపత్తి పెరుగుతుంది అని,విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధపడేటువంటి యువకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని వారి యొక్క లక్ష్యాన్ని చేరుకోవాలని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ పీఏసీ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, ప్రముఖ న్యాయవాది చల్ల మధు, భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ కవులు పాల్గొన్నారు. కవులు గడ్డం లక్ష్మణ్ , కొలుగూరి సంజీవరావు, క్రాంతి కుమార్, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.






# ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్**

**అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పో, కె.అనిల్‌కుమార్‌లతో కలిసి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన తేజావత్ శంకర్ తనకు కురవి మండలం మొగ్గులగూడెంలో 107/ఎలో మూడు ఏకరాల భూమి ఉందని దానికి లేఅవుట్ పర్మిషన్ కొరకు ధరఖాస్తు



చేసుకున్నా ఇంత వరకు ఇవ్వలేదని, సమస్యను పరిష్కరించి త్వరగా పర్మిషన్ ఇప్పించాలని కోరారు. పట్టణానికి చెందిన కొంతమంది సర్వే నెంబర్ 551కింద బై నంబర్లలో ఉన్న అసైన్డ్ ల్యాండ్‌ని 20ఏళ్ల కిందట కొనుగోలుచేసి సాగు చేసుకుంటున్నామని అట్టి భూమిని కేంద్రీయ విద్యాలయంకు కేటాయించాలని చూస్తున్నారని తమకు న్యాయం చేయాలని కోరారు. గార్ల మండలం శేరిపురం దుబ్బతండాకు చెందిన లావణ్య కవిత 2019నుండి2024వరకు వికలాంగ పెన్షన్ తీసుకున్నానని, ఇప్పుడు పెన్షన్ ఆగిపోయిందని అట్టి పెన్షన్‌ను తిరిగి ఇప్పించాలని కోరారు. మొత్తంగా 97ధరఖాస్తులు రాగా పరిష్కార నిమిత్తం ఆయా శాఖలకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో మధుసూదన రాజు, డిహెచ్ఎస్ మరియన్న, డిఏఓ విజయనిర్మల, రాజయ్య, నర్సింహమూర్తి, దేశిరాం, విజయ, యాదగిరి, శ్రీమన్నారాయణరెడ్డి, వినోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో శ్రీచైతన్య విద్యార్థి ప్రతిభ

మహబూబాబాద్ టౌన్,నవంబర్17,ప్రభాతవార్త:




రాష్ట్రస్థాయి 69వ స్కూల్ గేమ్స్‌లో అండర్-17 ఫుట్‌బాల్ పోటీల్లో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థి దార్ల సూరజ్‌వర్దన్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు స్కూల్ ప్రిన్సిపల్ మదార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా డాన్‌బాస్కో అకాడమీలో ఈ నెల 14నుండి16వరకు జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫుట్‌బాల్ పోటీల్లో బాలుర విభాగంలో దార్ల సూరజ్ పాల్గొని జట్టులో కిలకపాత్ర పోషించాడని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సూరజ్‌వర్దన్‌ను, తండ్రి సునిల్‌ను, పిఈటి యాకయ్యను శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజిఎం చేతన్‌లు ప్రత్యేకంగా అభినందించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రైమరీ-ప్రీప్రైమరి జోనల్ కోఆర్డినేటర్‌లు పార్వతి, గౌతమి, జోనల్ పిఈటి నాగరాజులు అభినందనలు తెలిపారు.

## దుకాణాల్లో మున్సిపల్ అధికారుల తనిఖీలు

**-11కేజీల ప్లాస్టిక్ కవర్ల సీజ్.. 7500జరిమానా**

మహబూబాబాద్ టౌన్,నవంబర్17,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని కొత్తబజార్‌లో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ ఆదేశాల మేరకు శానిటరి ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతిలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి 11కేజీల ప్లాస్టిక్ కవర్లు సీజ్ చేసి వారికి రూ.7500జరిమానా విధించినట్లు తెలిపారు. అదేవిధంగా వ్యాపార లైసెన్స్‌లు లేని దుకాణాలను గుర్తించి వారికి 13వేలు జరిమానాలు విధించినట్లు తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, షాప్‌లను సీజ్ చేయడం జరుగుతుందని, మున్సిపాలిటి పరిధిలోని అన్ని షాపులకు ట్రేడ్‌లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని పంటలకు మద్దతు ధర చెల్లించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్17,ప్రభాతవార్త:




రైతులు పండించే అన్ని రకాల పంటలకు మద్దతుధర చెల్లించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం గుజ్జు దేవేందర్‌తో కలసి ఆయన మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టపడి ఎంతో పెట్టుబడి పెట్టి ఆహార్నిశలు కృషిచేస్తుంటే ఎరువులు అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. అన్ని కష్టాలు ఎదుర్కొని పంట పండించాక మొంతా తుఫాన్ ప్రభావంతో జిల్లాలోని 18మండలాల్లో పంట నీటమునిగి రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడ్డారని, పంట నష్టపోయిన వారికి వెంటనే నష్టపరిహారం అందించాలని కోరారు. కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంబించి రైతుల పంటలను త్వరితగతిన కొనుగోలు చేసేలా చూడాలన్నారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రసాయనిక ఎరువులను తగ్గించి భూసారాన్ని కాపాడుకుందాం

బయ్యారం,నవంబర్17,ప్రభాతవార్త:



మండలంలోని వెంకట్రాంపురం పంచాయతీ పరిధిలో రైతులకు సమగ్ర, సస్యరక్షణ, ఎరువుల, విత్తనాల కోసం కార్డులను మండల వ్యవసాయ అధికారి రాజు సోమవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులకు ఎరువుల కార్డులను అందజేసి సక్రమ మార్గంలో ఎరువులు, విత్తనాలు అందించేందుకు సమగ్ర రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. రైతులతో 2025-26ఖరీఫ్ సంవత్సరంలో యూరియా కోసం రైతుల ఇబ్బందులను గమనించి కార్డులు పంపిణికి ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. అనంతరం రైతులతో మోతాదుకు మించి ఎరువులను వాడకుండా సేంద్రియ పద్దతిలో పచ్చిరొట్ట, పశువుల విసర్జకాలు వాడి భూసారాన్ని కాపాడి సమాజానికి మంచి పోషకాహారం నాణ్యమైన విత్తనాలు, ఆహారం అందించే విధంగా కృషిచేస్తామని రైతులతో ఏవో ప్రతిజ్ఞ చేయించారు. ఏఈవోలు నాగరాజు, అఖిల్ పాల్గొన్నారు.

## బాలిక చదువుకు న్యాయసేవాధికార సంస్థ భరోసా

మహబూబాబాద్ టౌన్,నవంబర్17,ప్రభాతవార్త:

మహబూబాబాద్‌కు చెందిన బాలిక తల్లిని కోల్పోయి, తండ్రి ఆధరణకు దూరమై ఇన్నేళ్లు సాగిన నానమ్మ ఇటీవల మరణించగా ఒంటరిగా మిగిలిన బాలికకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ భరోసా కల్పించింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్లు పసునూరి యాకయ్య, సరస్వతి నిర్వహించిన గడపగడపకు న్యాయం క్యాంపెయిన్‌లో భాగంగా బాలిక విషయం తెలుసుకున్న సంస్థ న్యాయమూర్తి శాలిని షాకెల్లి బాలికలను కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని కోరగా జిల్లా సంక్షేమ అధికారి సబితా ఆధ్వర్యంలో బాలికను బాలల సంరక్షణ మండలి ముందు ప్రవేశపెట్టి పట్టణంలోని స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో 8వ తరగతిలో చేర్పించారు. దీంతో పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## బయ్యారంలో ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేసిన తహశీల్దారు

బయ్యారం,నవంబర్17,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం మండల తహశీల్దారు నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల జాబితా, తదితర వివరాలను వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ చిరంజీవి తదితరులు ఉన్నారు.

## నమూనా ఎన్నికల విధానంపై అవగాహన

చిన్నగూడూరు,జనవరి17,ప్రభాతవార్త:



మండలంలోని జయ్యారం పాఠశాలలో సోమవారం ఎన్నికల విధానంపై సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు స్వామినాథ్‌బాబు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషశ్రీ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. నామినేషన్లు, ప్రచారం, ఓటింగ్, కౌంటింగ్ వంటి దశలను విద్యార్థులు స్వయంగా అనుభవించి తెలుసుకున్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాన్ని పాఠశాలల్లో నిర్వహించినందుకు చిన్నగూడూరు మండల విద్యాధికారి రవికుమార్ పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## భారతమాత సాహస పుత్రుడు లాలా లజపతిరాయ్

**-పెద్దినేని వెంకటేశ్వరరావు**

బయ్యారం,నవంబర్17,ప్రభాతవార్త:



భారతమాత సాహసపుత్రుడు లాలా లజపతిరాయ్ అని పెద్దినేని వెంకటేశ్వర రావు అన్నారు. లాలా లజపతిరాయ్ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం ఆయన మాట్లాడుతూ లజపతిరాయ్ దేశానికి చేసిన సేవలు ప్రజలందరికి స్పూర్తిదాయకం అన్నారు. వారు దేశానికి చేసిన త్యాగాలు ఎప్పటికీ దేశ ప్రజలకు స్పూర్తిగా నిలుస్తాయని పెద్దినేని గుర్తుచేసుకున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నెల్లికుదురు (ఇనుగుర్తి ),నవంబర్ 17,ప్రభాత వా

మండలంలోని చిన్న నాగారం మీట్య తండా పరిధి లోని లైనతండా లో రాజమాత వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ఇనుగుర్తి మండలం నూతన తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీఓ పార్ధసారధి సోమవారం నాడు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.....వరి దాన్యాన్ని బాగా



ఎండబెట్టి తాలు తెమ మట్టి పె ల్లలు లేకుండా తేవాలని అట్టి వరి దాన్యానికి మాత్రమే టో కెన్ లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు కాంటలు అయినా వారం పది రోజుల లో రైతుల అకౌంట్ లలో డబ్బులు ప డుతాయాని అన్నారు ఈ కార్యక్రమములో ఏ ఈ వో ముజాయిద్దీన్ పంచాయతీ కార్యదర్శి అనిల్ ఐకేపీ ఇంచార్జి లు బైరు శ్రీమతి నాయిని కోమలత కవిత సీసీ మీట్యా తండా మాజీ సర్పంచ్ నరేష్ మాజీ వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడి యాకాంతము కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మనాావుల్లి సతీష్ రైతులు గుండ్ల ఉప్పన్న భూక్యా ప్రభాకర్ బిచ్చ చంద్రమోళి గుగులోత్ శ్రీను రవి రైతు కూలీ లు నాయి ని ఐలయ్య జల్లే శ్రీను శీలం శ్రీను పాల్గొన్నారు

## నూతన తహసిల్దార్ గా శ్రీనివాస్

ఇనుగుర్తినెల్లికుదురు (ఇనుగుర్తి),నవంబర్ 17,ప్రభాత వా



మండల ఇన్చార్జి తహసిల్దార్ తరంగిణి బదిలీపై వెళ్లడంతో నూతన తహసిల్దారుగా పాల్వంచ డీటీగా పనిచేసిన సుంకరి శ్రీనివాస్ ప్రమోషన్ పై మండల నూతన తహసిల్దారుగా సోమవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండల అభివృద్ధిలో భాగంగా మండల ప్రజలందరూ సహకరించాలని, ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## కుల దురహంకార హత్య చేసిన నిందితులను శిక్షించాలి

నరసింహుల పేట నవంబర్ 17 ప్రభాత వార్త

కుల దురహంకార హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షి ంచాలని సిపిఎం జిల్లా నాయకులు గునుగంటి మోహన్



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా షాదునగర్ ఫరక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర చంద్రశేఖర్ ప్రేమ వివాహం చేసుకున్నాడని కారణంతో అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్ కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేసి సంజీవదానం చేసిన వారిపై కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కురుంది సురేష్ మందుల యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## గోడ పోస్టర్ ఆవిష్కరణ

నరసింహుల పేట నవంబర్ 17 ప్రభాతవార్త

నరసింహుల పేట మండలం పడమడి గూడెం గ్రామంలో సోమవారం



సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుల్లారెడ్డి 42వ వర్ధంతి గోడ ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పీడత ప్రజల ముక్తి కోసం పుల్లారెడ్డి చేసిన సేవలు మరువలేవని ఇలాంటి మహా వ్యక్తి పుల్లారెడ్డి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఈనెల 19న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకయ్య ఐ ఎఫ్ టి యు డివిజన్ కార్యదర్శి సాజన్ మల్లయ్య అజ్మ అస్లాం స్వామి భిక్షం రాజు రాములు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## శివాలయానికి 20వేల విలువచేసే వెండి శట గోపం బహుకరణ

నరసింహుల పేట నవంబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీ రాజరాజేశ్వరి ప్రసన్నాంజనేయ ఆలయంలో సోమవారం కౌసల్య దేవి పల్లి గ్రామానికి చెందిన భక్తుడు తాడూరి వెంకటేశ్వర్లు విజయ దంపతులు వారి కుమార్తె సింధుజ 20వేల రూపాయల విలువచేసే శట గోపమును ఆలయ అర్చకులు శ్రీ దేవేందర్ శర్మ గారికి అందజేశారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, నవంబర్ 17, ప్రభాతవార్త


ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యే విధంగా చేయాలని ప్రాథమిక వైద్యధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం గర్భినీస్త్రీలకు బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చుపెట్టుకోవద్దన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి చిన్నపిల్లలకు టీకాలు వేయాలన్నారు. గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. సీజనల్ వ్యాదులపై అవగాహన పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, హెచ్ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు శృతి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు ప్రభావతి, సునిత, సరిత, బుజ్జమ్మ, కోమల, హెల్త్ అసిస్టెంట్ సాయికృష్ణ, ఆశా కార్యకర్తలు రాధిక, శ్రీదేవి, రజిత తదితరులు పాల్గొన్నారు.



## ఆర్బటమే తప్ప అభివృద్ధి శూన్యం కన్పించని మండల అభివృద్ధి

నెల్లికుదురు(ఇనుగుర్తి ),నవంబర్ 17,ప్రభాతవా

మహబూబాబాద్ జిల్లాలో ఇనుగుర్తి మండలం కొత్తగా ఏర్పడి దాదాపు మూడు సంవ త్సరాలు కావస్తుంది కానీ అభివృద్ధి మాత్రం నత్త నడకన సాగుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి నెల్లికుదురు మండలం లోని చిన్న నాగారం మీట్య తండా చిన్నాముప్పారం దానిపరిధిలోని తండాలు కేసముద్రం మండలం లోని ఇనుగుర్తి కోమటిపల్లి అయ్యగారిపల్లి ఆయా గ్రామాల పరిధిలోని తండాలు దాదాపు 12గ్రామ పంచాయతీ లతో ఇనుగుర్తి మండలం ఏర్పాటు అయి నది మండల ఏర్పాటు కు ప్రజలు ఎన్నో పోరాటాలు ఉద్యమాలు రాస్తారోకోలు చేసి మండలాన్ని సాధించి కున్నారు ఆనాడు ఇనుగుర్తి నూతన మండల ప్రారంభ ఉత్సా హ సభకు ఆనాటి బి ఆర్ ఎస్ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు సత్యవతి రాతోడ్ రాజ్యసభ సభ్యులు vadhiraj వద్ది రాజు రవిచంద్ర ఎమ్మెల్యే ఎంపీలు ఎమ్మెల్సీ ఇంకా అనేక మంది అధికార పార్టీ ప్రజా ప్రతునిధులు వచ్చి ప్రజలకు మండల అభివృద్ధి కొరకు అనేక హామీలు ఇచ్చారు కానీ ఆ హామీలలో ఏ ఒక్కటి అమలు కాకపోవటం తో ఇనుగుర్తి మండలం అభివృద్ధి లో వెనుక పడిపోయిందని మండల వాసులు వాపోతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా మండలం అభివృద్ధి చెందు తుందని బావించి ప్రజలు ఎక్కువ మంది కాంగ్రెస్ పార్టీకి ఓటేసి ఎమ్మెల్యే ఎంపీ లను అధిక మెజారిటీ తో గెలిపించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో కూడా ప్రజలు ఆశించిన స్థాయి లో మండల అభివృద్ధి కి నిధులు రావడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికి తాత్కా లిక భవనాల తోనే ఏఎం ఆర్ ఓ ఎంపిడివో పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు జరుగుతున్నాయి ఎం ఆర్ ఓ ఎంపిడిఓ కార్యాలయాలలో అధికారిక లాగిన్ ఇవ్వకపోవడం తో ప్రజలకు సత్వరమే పనులు కాకపోవడంతో పాత మండలకేంద్రంలో కే పోవలసి వస్తుంది అని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు ముఖ్య మంత్రి ముఖ్య సలహా దారులు వేము నరేందర్ రెడ్డి ఈ జిల్లా వాసి కావడం తో ఇనుగుర్తి మండలం తొందరగా అభివృద్ధి చెందు తుందని మండల ప్రజలు బావించారు కానీ వారు అనుకున్న అంత అభివృద్ధి జరగడం లేదని మండల వాసులు అనుకుంటున్నారు మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి రావాలంటే సరిఅయిన రహదారులు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు మండల కేంద్రం లో అంతర్గత సీసీ రోడ్ లు లేకపోవడం జూనియర్ కళాశాల బస్సు స్టాండ్ విశ్రాంతి భవనం మార్కెట్ యార్డ్ రైతుల పి ఏ సి ఎస్ సెంటర్ లేకపోవడం తో మండల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటి కైనా కాంగ్రెస్ ప్రజా ప్రతిని ధులు ఎం ఏల్ ఏ ఎంపీ మంత్రులు ఇనుగుర్తి మండల అభివృద్ధి కి అధిక నిధులు కేటాయించాలని లేనిచో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతా మనే గుసగుసలు వినబడుతున్నాయి.






## భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

పర్వతగిరి, నవంబర్ 17, ప్రభాతవార్త

బావిని పూడ్చి అట్టి భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ వినతిపత్రాన్ని అందించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులతో ఫిర్యాదు చేశారు. పర్వతగిరి మండలంలోని సోమారం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ



పర్మిషన్ లేకుండా ఇదే గ్రామానికి చెందిన గద్దం వరుష రాములు ప్రభుత్వ బావిని పూడ్చి అట్టి భూమిని ఆక్రమించిన గద్దం వరుష రాములు పై గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా ఇంతవరకు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు అంతేకాకుండా గత 50 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వాలు గ్రామ ప్రజల మంచినీటి సమస్య తీర్చాలని ఉద్దేశంతో గ్రామములో బావిని తవ్వి రాతి కట్టడాలతో నిర్మించిన ప్రభుత్వ బావి భూమిని ఆక్రమించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ బావిని పూడ్చి అట్టి భూమిని ఆక్రమించిన గద్దం వరుష రాములు పై స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన కాలయాపన చేస్తూ భూ అక్రమ దారుణంతో కుమ్మక్కై గ్రామ ప్రజలు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ బావిని పూడ్చిన వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భావి స్థలాన్ని ప్రభుత్వము స్వాధీనం చేసుకొని అట్టి స్థలానికి హద్దులు నిర్ణయించవల సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జిల్లా నాయకులు తాటికాయల నరసయ్య పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ దుర్మరణం

పర్వతగిరి, నవంబర్ 17, ప్రభాతవార్త

ట్రాక్టర్ డ్రైవర్ దుర్మరణం పాలైన సంఘటన మండలంలోని కల్లెడ గ్రామంలో సోమవారం నెలకొంది.



గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కల్లెడ గ్రామంలోని వడ్లకొండ మల్లయ్య బావి సమీపంలో ఇవాళ మధ్యాహ్నం జరిగిన దుర్ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం.ట్రాక్టర్లో బస్తాల లోడ్ తో నడుపుతున్న సమయంలో డ్రైవర్ ట్రాక్టర్ కింద పడిపోయి ఘటన స్థలానికే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.

## నూతన డి.ఎస్.ఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్

నవంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండ జిల్లా కు నూతనంగా వచ్చిన డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై అధికారి (డి.ఎస్.ఓ) ని రేషన్ షాప్స్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల



రమేష్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గం బొకేలు శాలువాలతో ఘనంగా సన్మానించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేషన్ షాప్స్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మహేశ్వరం గౌరీ శంకర్, పోతురాజు రమేష్, బత్తుల మహేష్, వంగరామరాజు మల్లేశం, పోశాలు, ప్రభాకర్, జిల్లా బాబు, జయపాల్, వీరస్వామి, విజయ్ పాల్, ఏలియా, శ్రీ శైలం, రామకృష్ణ, ప్రభాకర్, సిద్ధులు, రాజు, ఆర్. రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్,

జంగా.రాఘవరెడ్డినవంబర్17 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)

టేకులగూడెం గ్రామంలో కాసగోని.రవి,స్వరూప గౌడ్ కుమారుడైన శ్రీకాంత్ వివాహంలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా.రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## సర్వే రెమ్యునరేషన్ చెల్లించాలి

గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త

కులగణన సర్వే విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలని, ఉపాధ్యాయులను విద్యేతర పనుల నుండి విముక్తి చేయాలని, అన్ని గురుకుల, మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు చెల్లించాలని టిఎస్ యూటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఎస్ యూటీఫ్ గూడూరు మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో నిర్వహించిన సమావేశాలలో ఆయన



మాట్లాడారు. కుల గణన సర్వే విధులు నిర్వహించిన సూపర్వైజర్ లకు రూ. 12 వేలు, ఎన్యూమరేటర్ లకు రూ. 10 వేల చొప్పున చెల్లించాల్సిన రెమ్యూనరేషన్ ఏడాది దాటిన చెల్లించలేదని జిల్లా అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా ఫలితం లేదని పోరాటానికి ఉపాధ్యాయులు సిద్ధం కావాలని అన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి 2011 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినాహాయింపు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డీఏ లను మంజూరు చేయాలని, 2023 జూలై నుండి పిఆర్సి అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులన్నిటిని క్లియర్ చేయాలని,317 జీవో వల్ల స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలని,సర్వీస్ నిబంధనలు 11,12 ప్రకారం కామన్ సీనియారిటీ ద్వారా ఎస్ ఏ లకు, పి డి లకువ పదోన్నతులు కల్పించాలని,గురుకులాలన్నింటికి కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, మైనారిటీ గురుకుల టైం టేబుల్ మాదిరిగా అన్ని గురుకులాల్లో మార్చాలని, గురుకుల, కెజిబివి స్కూల్స్ లో కేర్ టేకర్ లను నియమించాలని, గురుకులాల్లో పిజిటి హిందీ పోస్ట్ మంజూరు చేయాలని , మోడల్ స్కూల్, అన్ని గురుకులాల ఉపాధ్యాయులకు 010 పద్దు కిందకు తేవాలని, కేజీబీవీ టీచర్లకు మినిమం బేసిక్ పే అమలు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధనసరి రమేష్, మండల బాధ్యులు దబ్బకట్ల రమేష్, బత్తుల శ్రీనివాస్, గాదం స్వామినాథన్ పాల్గొన్నారు.

## శివాలయంలో కార్తీక సోమవార సందడి

గూడూరు, నవంబర్ 17, ప్రభాతవార్త

కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా గూడూరు సనాతన శివాలయం భక్తులతో కిటకిటలాడింది. ఆరోజు వేకువజాము నుండే ఆలయానికి చేరుకున్న భక్తులు విగ్రహాల రూపంలో ఉన్న శివపార్వతులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మరో గర్భగుడిలో ఉన్న శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు పంచనాద హారతి సమర్పించారు. ఆలయంలో సోమవారం మధ్యాహ్నం వరకు భక్తుల సందడి కొనసాగగా తిరిగి సాయంత్రం ప్రత్యేక పూజలు ప్రారంభించారు. రోజులాగే యధావిధిగా ధ్వజస్తంభం వద్ద ఆకాశదీపానికి పూజలు నిర్వహించి భక్తుల చేతులమీదుగా ధ్వజస్తంభం పై ఆవిష్కరించారు. ఆ సమయంలో భక్తులు శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మారు మోగించారు. ఆలయంలో భక్తులు దీపాలు వెలిగించి కార్తీక శోభను తెచ్చారు. అదే విధంగా ఆలయానికి చేరుకున్న భక్తులు భక్తి ప్రపత్తులతో ఇంటి వద్ద తయారు చేసుకుని వచ్చిన 108 రకాల నైవేద్యాలను శివయ్యకు సమర్పించారు. భజన పాటలతో ఆది దేవతలను ప్రార్థించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి కొండా సురేఖ

నవంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

భీమారం తార గార్డెన్ లో హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీ లోని భూక్య కమలమ్మ హరి సింగ్ నాయక్ కుమారుడు రాజేందర్ కోడలు మోనిక పెళ్లి రిసెప్షన్ లో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆమెతోపాటు కార్పొరేటర్ రవి నాయక్, రాజు నాయక్, టీవీ5 యాంకర్ రేచల్, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ వధూవరులకు పట్టు వస్త్రాలను అందజేశారు. వీరితోపాటు రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్, టీవీ5 యాంకర్ రేచల్ (రజిత), లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఎస్సీ ఎస్టీ యూనియన్ అధ్యక్షులు లావుడియా వనిత గోవర్ధన్, మంత్రివర్యులు కొండ సురేఖ గన్మెన్ జ్యోతి సునీల్ నాయక్, చుక్కి బాయి చొక్లా నాయక్, భూక్య సునీత మోహన్ నాయక్, బిల్డర్ రాధా రాజు నాయక్,



వెంకన్న నాయక్, వినోద్, కోర్ర విమల జెట్ మాల్, ప్రమోద్, కేతావత్ సందీప్ కుమార్, లావుడియా శ్రీను నాయక్, మాలోత్ పులి రాజు, బిక్షపతి, స్వాతి రవీందర్ నాయక్, మను శ్రీ, శ్రీమన్, దీప్తి, విశ్వతేజ్, నవనీత్, చోటు నాయక్, కాంతమ్మ, బుజ్జమ్మ సరూప, అరుణ్, బిక్షు నాయక్, రాందాస్, రమేష్ నాయక్, రాజేందర్, నగేష్, లోకేష్, సుమన్, జగ్ మల్, సత్యయ్య, రాజు, సుమన్, రమేష్, మొదలైన వారు రాజకీయ నాయకులు బంధుమిత్రులు పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# నేషనల్ హైవే దుస్థితి ఇదీ..!!

- ఓవైపు దుమ్ము.. మరోవైపు గుంతలు
- నరకప్రాయంగా ప్రధాన రహదారి
- మొద్దునిద్రలో జాతీయ రహదారి అధికారులు
- పట్టించుకోని అధికారులు.. పాలకులు

**బచ్చన్నపేట, నవంబరు 17 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట పరిధిలోని గ్రామాలను కలుపుతూ సిద్దిపేట, జనగామ జిల్లాకు వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణానికి మోక్షం కలగడం లేదు.... నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ రహదారిపై



ఓవైపు దుమ్ము మరో వైపు రహదారిపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని రహదారి రోజు రోజుకీ అధ్వాన్న స్థితి ఏర్పడి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. బచ్చన్నపేట ప్రధాన రోడ్డుపై ఉన్న లోతైన గుంతలో సోమవారం ఒక సరుకు ట్రాలీ ఆటో ఎడమవైపుభాగం పూర్తిగా ఇరుక్కుపోయిన ఘటన స్థానికుల ఆగ్రహానికి గురైంది. బస్తాలతో లోడెడ్‌గా వస్తున్న ఆటోచక్రం ఒక్కసారిగా గుంతలో జారిపడడంతో వాహనం స్తంభించి ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నట్టు డ్రైవర్ తెలిపారు. దీంతో అక్కడ గుంపులుగా చేరిన ప్రజలు



ప్రయాణం నరకప్రాయంగా మారింది. బచ్చన్నపేట మండలకేంద్రం నుండి మూడుకిలోమీటర్లు గల మండల రహదారిపై మండిపడుతూ బచ్చన్నపేట మండలకేంద్రం ఇలా ఉంటే గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో...? అభివృద్ధి అంటూ చెప్పుకునేవారు ఒక్కసారి ఈ గుంతల్లో ప్రయాణిస్తే అసలు రోడ్డు పరిస్థితి తెలుస్తుందని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫోటోలో కనిపిస్తున్నట్లే రహదారి అంచు పూర్తిగా కుంగిపోవడంతో గుంతలోనీరు నిల్చి ప్రమాదాలకు దారి తీస్తోంది. చిన్న వాహనాలు మాత్రమే కాదు, బస్సులు, స్కూల్ వాహనాలు కూడా ప్రతిరోజూ ఇక్కడే గమనించే విషయం స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రజలు వెంటనే రహదారిని మరమ్మతులు చేసి, గుంతలను పూడ్చాలని, లేకపోతే రోజుకో ప్రమాదం తప్పదని హెచ్చరిస్తున్నారు. ఈ రోడ్డు మీద ప్రయాణించడం అంటే మరణాన్ని పిలుచుకోవడమే అని స్థానికులు మండిపడుతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని, కనీస మరమ్మతులు కూడా చేయలేని అభివృద్ధి ప్రాధాతలపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారం చేపట్టాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-జిల్లా ప్రజావాణిలో 37 దరఖాస్తుల స్వీకరణ

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



ప్రజలు సుదూర ప్రాంతాల నుండి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి తమ సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పిస్తున్నారని, అట్టి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారం కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించిన కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ప్రజలు అనేక రకాల సమస్యలను తెలియజేస్తున్న నేపథ్యంలో, స్వీకరించిన దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నామని తెలిపారు. తదుపరి ప్రజావాణి వరకు జీరో పెండింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సోమవారం ప్రజావాణి అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి, దరఖాస్తుల పరిష్కార స్థితిపై సమీక్షి స్తానని కలెక్టర్ తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా, బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా నందీశ్వరుడి అభిషేకం

-చివరి సోమవారం భక్తులతో కిటకిటలాడిన ఆలయం

-మహోత్తర ఘట్టాన్ని వీక్షిస్తూ తరించిన భక్తజనం..

-ప్రవచనాలు వల్లించిన బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి

మహదేవపూర్, నవంబర్ 17, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం సోమవారం కార్తీక బహుళ త్రయోదశి సందర్భంగా శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో నందీశ్వరుడికి అభిషేకం కార్యక్రమాన్ని ఆలయ అధికారులు, అర్చకులు కన్నుల పండువగ నిర్వహించారు. మహోత్తర కార్యక్రమానికి ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచనాలు వల్లించారు. నందీశ్వరునికి విశేష ద్రవ్యాభిషేకం, పాలు, గంధం, పసుపు, కుంకుమలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్తర ఘట్టాన్ని వీక్షిస్తూ ఆధ్యాత్మిక పరవశంతో భక్తులు తరించారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో కాళేశ్వర క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. వేకువజాము నుండే భక్తులు ఆలయానికి పోటెత్తారు. పవిత్రమైన కార్తీక సోమవారం రోజున శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తులు త్రివేణి సంగమ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచనామృతం అందించారు. ఆయన ప్రవచనాలను వినేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్తీక మాసం యొక్క ప్రాముఖ్యతను, శివారాధన విశిష్టతను ఆయన తన ఉపన్యాసాలతో భక్తులకు వివరించారు. భక్తులలో భక్తి భావాన్ని ఆయన ప్రవచనాలు మరింత పెంపొందించాయి. కార్తీక చివరి సోమవారం కావడంతో భక్తులు గోదావరి మాతకు మొక్కులు చెల్లించి దీపాలను వదిలారు. ఆలయంలోని ఉసిరి చెట్టు వద్ద ప్రదక్షిణలు చేసి, ముగ్గులు వేసి, లక్ష వత్తులు వెలిగించారు. శ్రీ సుభానందదేవి(పార్వతి అమ్మవారు) ఆలయంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అర్చకులకు దీపదానాలు చేశారు. ఆలయానికి వివిధ పూజలు, ప్రసాదాల ద్వారా ఆలయానికి రూ.5,82,000/- ఆదాయం సమకూరినట్లు ఈఓ ఎస్.మహేష్ తెలిపారు.





# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త – జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆకర్షణీయమైన ప్రకటనలకు మోసపోకుండా, సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లు, అలాగే ఐపిఓ ఆఫర్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. మోసగాళ్ల పద్ధతులు ప్రముఖ కంపెనీల పేరుతో నమ్మదగినట్లుగా కనిపించే నకిలీ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లు రూపొందించడం వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్, ఇమెయిల్ వంటి వేదికల ద్వారా ఆకర్షణీయమైన లింకులు పంపడం, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, త్వరిత రిటర్న్స్ వంటి వాగ్దానాలతో పెట్టుబడిదారులను నమ్మబలకడం, బ్యాంక్ వివరాలు, ఆధార్, పాన్



వివరాలు లేదా యుపిఐ చెల్లింపులు కోరడం, కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికేట్‌లు పంపి ప్రజలను నమ్మించడం, ప్రజలు డబ్బు బదిలీ చేసిన తరువాత వెబ్‌సైట్ లేదా యాప్‌ను మూసివేసి పరారవడం, నకిలీ ట్రేడింగ్ యాప్‌ల మోసాలు అని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోలు, వాట్సాప్ మరియు టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా రోజుకు భారీ లాభాలు, 100% రిటర్న్ వంటి తప్పుడు వాగ్దానాలతో ప్రజలను వలలో వేస్తున్నారన్నారు. చిన్న మొత్తంలో కొంత లాభం చూపి నమ్మబలికి, తరువాత పెద్ద మొత్తాలు పెట్టాలని ఒత్తిడి చేస్తారన్నారు. విత్‌డ్రా చేయాలనుకున్నప్పుడు ట్యాక్స్, సర్వీస్ చార్జీల పేరుతో మరిన్ని మొత్తాలు అడుగుతారని తెలిపారు. చివరికి యాప్ యాక్సెస్‌ను బ్లాక్ చేసి మాయం అవుతారన్నారు. ప్రజలు తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏ ఐపిఓ లో పెట్టుబడి చేసేముందు ఎస్ఈబిఐ, ఎన్ఎస్ఈ, బిఎస్ఈ అధికారిక వెబ్‌సైట్లు తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఐపిఓ ఆఫర్లను నమ్మరాదని, ఎవరైనా అడ్వాన్స్ పేమెంట్ లేదా రిజిస్ట్రేషన్ ఫీజు అడిగితే వెంటనే అప్రమత్తం కావాలన్నారు. గ్యారంటీ రిటర్న్స్ పేరుతో వచ్చే ఆఫర్లను పూర్తిగా తిరస్కరించాలని, తెలియని యాప్ లింకులు, వెబ్‌సైట్లు వాడకూడదన్నారు. పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేసే వ్యక్తులను వెంటనే బ్లాక్ చేయాలని తెలిపారు. వినియోగించే ట్రేడింగ్ యాప్ లేదా వెబ్‌సైట్ ఎస్ఈబిఐ/ఆర్‌బిఐ వద్ద రిజిస్టర్డ్ అయ్యిందా అని తప్పనిసరిగా చెక్ చేయాలని, ఏవైనా అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పరకాల నవంబర్ 17 (ప్రభాత వార్త)

సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సోమవారం పరకాల మండలంలోని లక్ష్మీపురం, వెల్లంపల్లి, పోచారం, కామారెడ్డి పల్లి గ్రామాల్లో సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు భూమి పూజ నిర్వహించారు. తోలుత లక్ష్మీపురం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే పోచారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...



గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మోలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేద మంత్రోచ్ఛరణలతో మహారుద్ర యాగం

వేద పండితుల మంత్రాలతో పట్టణం మార్మోగింది.

అధిక సంఖ్యలో హాజరైన భక్తజనం

*పరకాల నవంబర్ 17 (ప్రభాత వార్త)*




వేద పండితుల మంత్రాలతో పరకాల పట్టణం మార్మోగింది. ప్రసిద్ధ శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో అర్చకుల ఆధ్వర్యంలో, ఆలయ కమిటీ సభ్యుల నేతృత్వంలో మహా రుద్ర యాగం ఘనంగా జరిగింది. బ్రాహ్మణులందరూ ఏకమై స్వామి,అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని మహారుద్ర యాగానికి శ్రీకారం చుట్టారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారుగా 50మంది వేద పండితులు వచ్చి యాగాన్ని నిర్వహించారు. గణపతి, రెండోరోజు శివపార్వతులు, మూడోరోజు చండీమాత పూజలు నిర్వహించారు. మహా రుద్ర యాగాన్ని తిలకించేందుకు పరకాల నియోజక వర్గాల్లోని వివిధ ప్రాంతాల భక్తజనం అధిక సంఖ్యలో వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు దర్శనం చేసుకునేలా వెసులుబాటు కల్పించారు. మధ్యాహ్నం వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాగానికి వచ్చిన భక్తులు ప్రసాదాన్ని స్వీకరించి ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఇంత పెద్దఎత్తున మహా రుద్రయాగం నిర్వహించడం, రుద్ర యాగాన్ని చూసే భాగ్యం తమకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని భక్తులు అంటున్నారు.మహా రుద్ర యాగంలో భాగంగా గోపుజా, మహా గణపతి పూజ, యాగ శుద్ధి కోసం పుణ్య వచణం, రక్షాబంధనం, పంచవరణదేవతా అవాహన, అగ్ని సంస్కారం,పూజలు నిర్వహించారు.

**పది వేల మంది భక్తులకు అన్నదానం.**

..రుద్ర యాగానికి వచ్చిన భక్తులకు ఇనగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహా రుద్ర యాగాన్ని భక్తులు దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో వచ్చారు. సుమారుగా పది వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. యాగానికి వచ్చిన ప్రతి భక్తుడికి ప్రసాదాన్ని అందించినట్లు వెంకట్రాంరెడ్డి తెలిపారు.యాగం చేయడం గొప్పవిషయం...లోకం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని బ్రాహ్మణులు అందరూ కలిసి మహారుద్ర యాగం చేయడం గొప్పవిషయమని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి దంపతులు రుద్ర యాగానికి హాజరై యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ లోక కల్యాణార్థం మహా రుద్ర యాగాన్ని నిర్వహించడం శుభసూచికమని తెలిపారు. యాగాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండేందుకు బ్రాహ్మణులు యాగం నిర్వహిస్తున్నందుకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.యాగ స్థలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండడంతో పాటు,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు విశిష్ట సేవలను అందించారు.వీరితోపాటు అగ్నిమాపక సిబ్బంది, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో సేవలందించి యాగకురతో దిగ్విజయంగా ముగియడంలో భాగస్వాములయ్యారు.

## శ్రీ ముఖ్యనాథ స్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు



*ధర్మసాగర్ నవంబర్ 17 ( ప్రభాతవార్త):*

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని కాకతీయుల కట్టడాలలో పురాతనమైన శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయంలో సోమవారం కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులు పోటెత్తారు. ఉదయం నుండే ధర్మసాగర్ మండలం పట్టణ పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి ముఖ్యనాథుని దర్శనం చేసుకుని పుట్టలో వెలసిన శివ లింగం దగ్గర దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టూ చెరువు, గుట్టలు ఆహ్లాదమైన వాతావరణం ఉండటంతో భక్తులు ప్రకృతి రమణీయ దృశ్యాలను చాల సేపు చూస్తూ గడిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పునః నిర్మాణ వ్యవస్థాపక చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర ఆలయ అర్చకులు రాజు శాస్త్రీ ప్రధాన సలహాదారులు మారబోయిన యాదగిరి దారపు చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి సంపత్ కుమార్ డైరెక్టర్ పూజారి నగేష్ మారబోయిన సునిత దారపు రమ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలతో పత్తి రైతులకు తీవ్ర నష్టం

పత్తి కొనుగోళ్లలో సిసిఐ షరతులను ఉపసంహరించుకోవాలి

రైతుల పత్తి కొనుగోళ్లను వెంటనే పునరుద్ధరించాలిఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

*నవంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*




కేంద్ర ప్రభుత్వ విధానాలు, సిసిఐ షరతులతో పత్తి రైతులకు తీవ్రమైన నష్టం ఏర్పడుతున్నదని తక్షణమే పత్తి కొనుగోళ్ల సందర్భంగా పెట్టిన ఆంక్షలు ఎత్తివేసి సిసిఐ రైతుల పత్తి కొనుగోళ్లను జరపాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. లేకపోతే సిసిఐ, మార్కెట్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. సోమవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో ఓంకార్ భవన్ లో జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన సమావేశం జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పత్తి రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షాలు దెబ్బతీసాయని ఈ క్రమంలో ఎకరాకు 10 నుంచి 15 క్వింటాలు పండాల్సిన పత్తి కేవలం 5 క్వింటాల లోపే దిగుబడి వచ్చిందని ఇలాంటి స్థితిలో రైతులు పత్తిని మార్కెట్లో అమ్ముకుందామంటే కనీస మద్దతు ధర అమలు కాక దళార్లు క్వింటాకు రెండు వేల రూపాయల చొప్పున దోచుకుంటున్నారని ఈ క్రమంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేంద్రాలు కనీస మద్దతు ధర అమలు చేసి ఆదుకుంటాయని భావిస్తే అందుకు విరుద్ధంగా సిసిఐ అనేక షరతులు విధిస్తూ రైతుల పత్తి కొనకుండా కుంటి సాకులు చెబుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ క్రమంలో పత్తి మిల్లుల యజమానులు సైతం సీసీఐ విధానాలతో ఏకీభవించక కొనుగోలు జరపమని బంధు చేయడం రైతులను అగాధంలోకి నెట్టివేసినట్లు అవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే సిసిఐ పత్తి కొనుగోళ్ల సందర్భంగా పెట్టిన షరతులను ఉపసంహరించుకొని భేషరతుగా రైతుల పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అలాగే పత్తి మిల్లుల వ్యాపారులతో చర్చలు జరిపి కొనుగోళ్లలో అవాంతరాలను నివారించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పత్తి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## రిజర్వేషన్ సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి


*పరకాల నవంబర్ 17 (ప్రభాత వార్త)*



వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు మార్క రఘుపతి గౌడ్ అన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు మార్క రఘుపతి గౌర్డ్కమంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని చేపట్టి ప్రజలను చైతన్యపరిచే రిజర్వేషన్ సాధించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. బీసీ లకు రిజర్వేషన్ పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, మండలిలో తీర్మానం చేసిందని కేంద్ర ప్రభుత్వానికి బిల్లు కాపీ పంపడం జరిగిందని చెప్పారు. బిల్లు అమలు పరచకుండా గవర్నర్ వద్ద పెండింగ్ లో పెట్టించింది కేంద్ర ప్రభుత్వమని అన్నారు. ప్రతి బీసీ బిడ్డ బిల్లు అమలు కోసం ఉద్యమం చేపట్టి బీజేపీ నాయకులపై ఒత్తిడి తేవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనాభా దమాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ పెంచాలని కోరారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు పరిచే విషయంలో ఏర్పడని ఆటంకం బీసీ రిజర్వేషన్లు అమలుపరిచే విషయంలో ఆటంక పరచడం తగదన్నారు.బీసీ బిల్లు ఆమోదం పొందే వరకు బీసీ నాయకులు సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్మీ అధికారులు

*ప్రభాతవార్త సుబేదారి:*



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను చెన్నైలోని ఆర్మీ రిక్రూటింగ్ డీడీజి , బ్రిగేడియర్ ఆర్. కె. అవస్థి, సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ డైరెక్టర్ కల్నల్ సునీల్ యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీకి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో బ్రిగేడియర్ ఆర్. కె. అవస్థి, కల్నల్ సునీల్ యాదవ్ చర్చించారు.

## ప్రతిజ్ఞ దివస్ గోడపత్రిక ఆవిష్కరించిన స్వేరోస్ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ దుర్గయ్య

*నవంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:ఈనెల నవంబర్ 23న స్వేరోస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన శుభ సందర్భంగా ప్రతిజ్ఞ దివస్ పేరుమీద ఈ వారం రోజులపాటు వివిధ మాధ్యమంలో అనేక ప్రోగ్రామ్స్ జరుపుటకు సిద్ధమైన సందర్భంగా సోమవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ వద్ద స్వేరోస్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ కన్వీనర్ బల్లూరి దుర్గయ్య గోడపత్రిక ను ఆవిష్కరించారు. సేవా దినోత్సవం, జ్ఞాన జ్యోతి దినోత్సవం, ప్రేరణ దినోత్సవం ,స్వేరోవిందు, పర్యావరణ దినోత్సవం, నాయకత్వ దినోత్సవం మరియు ప్రతిజ్ఞ దినోత్సవం సందర్భంగా ఈ యొక్క మాధ్యమంలో ప్రతిజ్ఞ దివస్ చేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో స్వేరోస్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య ,ఎస్ఆర్పీలు , స్వేరోస్ రాష్ట్ర నాయకులు, స్వేరోస్ జిల్లా నాయకులు, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ విద్యార్థి విభాగం మరియు తదితరులు పాల్గొన్నారు.

## సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై ఎమ్మెల్యే నాయిని తీవ్ర విచారం

*నవంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో పలువురు నిరపరాధుల ప్రాణాలు కోల్పోవడం పట్ల వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి గురించి వస్తున్న సమాచారం మరింత కలచివేస్తోందని ఆయన అన్నారు. ప్రమాదంలో మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో ఉండటం హృదయాన్ని మరింత కలతపెట్టే విషయం అని నాయిని రాజేందర్ రెడ్డి విచారించారు. ప్రాణాలు కోల్పోయిన ప్రతి ఒక్కరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని, బాధిత కుటుంబాలు ఈ కష్ట సమయంలో ధైర్యం కోల్పోకుండా భగవంతుడు వారి వెంట ఉండాలని ఆకాంక్షి స్తున్నానని తెలిపారు.ఈ ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ముఖ్యమంత్రి అందెశ్రీ కి ఇచ్చిన గౌరవాన్ని దళిత ప్రజానీకం మరువలేనిది

*నవంబర్17 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)*



ప్రముఖ కవి ,తెలంగాణ జాతీయ గీతాన్ని రచించిన తెలంగాణ సాధన పోరాట యోధుడు ,అందెశ్రీ ఆత్మకు శాంతి కలగాలని అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాజీపేట చౌరస్తా నందు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.సంఘం ముఖ్య సలహాదారులు,పసునూరి.మనోహర్,సంఘం చైర్మన్ బొడ్డు దేవయ్య, అందెశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి వేశారు,అనంతరం పసునూరి.మనోహర్ మాట్లాడుతూ అందెశ్రీ నిరక్షరాస్యులు కానీ తన చిన్నతనం నుండి బర్రెలను కాచుకుంటూ ఈ సమాజంలో ఉన్న ప్రకృతి అందాలను వీక్షి స్తూ తనకు వచ్చిన ఆలోచనలు పాటల రూపంలో పాడుతూ ప్రజల హృదయాలను నిలిచిపోయారన్నారు.తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో తెలంగాణ ప్రజానీకాన్ని ఉర్రూతలు ఊగించి తెలంగాణ సాధించుటలో ముఖ్యపాత్ర పోషించినారు,అందెశ్రీ రాసిన జయ



జయహే తెలంగాణ పాటను తెలంగాణ రాష్ట్ర జాతీయగీతం గా గుర్తింపు పొందినది.అందెశ్రీ రాసిన పాట మాయమైపోతున్నారమ్మా మనిషన్న వారు మచ్చుకైనా కానరారు మానవత్వం ఉన్నవారు,అనే పాట ఉభయ తెలుగు రాష్ట్రాలలో భారతదేశంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.ఈ పాట ప్రజల హృదయాలలో నిలిచిపోతుందని అన్నారు.బొడ్డు దేవయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అందెశ్రీ కి ఇచ్చిన గౌరవాన్ని దళిత ప్రజానీకం మరువలేనిది అన్నారు. వారి కుమారునికి డిగ్రీ కాలేజీ లెక్చరర్ గా అందెశ్రీ స్మృతి వనం ఏర్పాటు చేయుటలో క్యాబినెట్లో చర్చించి చేస్తున్నందుకు అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాష్ట్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి కొండ్రతిరుపతి ,కవంపల్లి మోహన్ రావు ,నద్దునూరి జానకిరామ్, రేణిగుంట్ల రమేష్, ఐలయ్య, నదునూరిశ్రీనివాస్ ,రాజేష్ ,నద్దునూరి రాజా లక్ష్మణ్, పోగులశ్రీనివాస్ ,నద్దునూరి రాజేశ్వరరావు, శ్రీనివాస్, చిన్న తదితరులు హాజరై అందెశ్రీ కి నివాళులు అర్పిస్తూరాష్ట్ర ముఖ్యమంత్రి కి క్యాబినెట్ మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## చెరువు మరమ్మత్తులు చేపట్టాలి

**మడికొండ ముదిరాజ్ సంఘం**

*నవంబర్17 కాజిపేట్ మండల్ (ప్రభాత వార్త*

)మడికొండ ముదిరాజ్ సంఘం సభ్యులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే, కె.ఆర్. నాగరాజు ని కలిసి, మడికొండ చెరువు ఇప్పుడున్న ప్రమాదకర పరిస్థితి గురించి తెలియపరిచారు.చెరువు ఎడమ,కుడి బండలు దెబ్బతినటం, చెరువు మొత్తం బండలు బీటలు పడటం,వేల ఎకరాల రైతులపై ప్రభావం, గ్రామాలపై పడుతున్న ప్రమాదం వంటి అంశాలను ఎమ్మెల్యే కి తెలియజేశారు.చెరువు తక్షణ మరమ్మత్తు, బండల పునర్నిర్మాణం, డీసిల్టింగ్ వంటి పనులు చేయాల్సి న అత్యవసరం ఉంది అన్నారు, రైతులు చెరువు కట్టలు, పంట కాలువలు బాగుచేయాలని వివరించారు.గతంలో వచ్చిన వర్షాల వల్ల అవి దెబ్బతిన్నాయి. త్వరగా పనులు పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు,ఇది భూగర్భ జలాలను పెంచి, రైతులకు, మత్స్యకారులకు, కల్లుగీత కార్మికులకుసహాయపడుతుంది.అని వారువివరించారు.ఎమ్మెల్యే సమస్యను



పూర్తిగా విని, పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ వినతి పత్రం కార్యక్రమంలో పాల్గొన్న వారు, దువ్వ నవీన్, దువ్వ కొమురయ్య, దువ్వ శ్రీకాంత్, దువ్వ చిన్న కుమార్, దువ్వ విజయ్, నర్రా దుర్గయ్య, నర్రా కొమురయ్య, కుక్కల దేవరాజ్, కుక్కల శ్రీకాంత్, నర్రా నరేష్, సమ్మయ్య, రవి, సదానందం,మాస్టర్.కుమార్,కుక్కల శ్రీను, యాదగిరి.పాల్గొన్నారు

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

*..ప్రభాతవార్త సుబేదారి:*

హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజావాణి కార్యక్రమానికి 139 వినతులుహనుమకొండ: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వినతులను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, మున్సిపల్, తదితర సమస్యలపై ప్రజలు 139 వినతులను కలెక్టర్, అదనపు కలెక్టర్లకు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పలు మండలాలకు సంబంధించిన వినతులపై పరిష్కార చర్యల నిమిత్తం తహసిల్దార్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్,జంగా.రాఘవరెడ్డి

*నవంబర్17 కాజిపేట్ మండల్ (ప్రభాత వార్త)*



టేకులగూడెం గ్రామంలో కాసగోని.రవి,స్వరూప గౌడ్ కుమారుడైన శ్రీకాంత్ వివాహంలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా.రాఘవరెడ్డి

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల.విజయ్ కుమార్

*నవంబర్17 కాజిపేట్ మండల్ (ప్రభాత వార్త)*



కాజిపేట్ మండలం మడికొండ కరిష్మా గార్డెన్లో లో 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ డివిజన్ అధ్యక్షులు దొంగల.కుమార్ యాదవ్,కుమారుడు,మహేంద్ర,యాదవ్,కీర్తన యాదవ్ పెళ్లి రిసెప్షన్ లో పాల్గొని అక్షంతలతో ఆశీర్వదించిన 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల.విజయ్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల.విద్యాసాగర్, సురేందర్,సిరిపాక కుమార్, సమ్మయ్య, మాచర్ల శేఖర్, రవీందర్, రఘుపాల్, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*చౌటుప్పల్, నవంబర్ 17 (ప్రభాత వార్త)*

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఉన్న ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సాయంత్రం చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీ లు పూర్తి చేశారా అని అడిగి తెలుసుకొని ఎప్పటికపుడు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు చేసినంత వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు పడ్డాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మిల్లర్ల వద్ద లారీలు ఆగుతున్నాయని, లారీల వచ్చిన వెంటనే అన్లోడ్ చేసి లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపాలన్నారుఽ్యాల నాగరాజు, సింగిల్ విండో కార్యదర్శి ఎరుకల రమేష్, తదితర అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ సిపిఐ ధ్యేయం

**సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శేఖర్ రెడ్డి**

*చౌటుప్పల్, నవంబర్ 17 ప్రభాతవార్త*

ప్రజాస్వామ్య పరిరక్షణ సిపిఐ ధ్యేయమని పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీఐ బస్సు జాత కరపత్రంను పల్లె శేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు, కార్మిక, రైతు ఉద్యమాలలో పోరాటాలను ప్రజలకు వివరించేందుకు, సామాజిక న్యాయం కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, సీపీఐ వందేళ్ల ప్రచార బస్సు జాత ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నాయకత్వంలో గద్వాల నుండి ప్రారంభమై ఖమ్మంలో ముగుస్తుందని తెలిపారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్ల ఉత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి బస్సు జాత నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఫ్లోరైడ్, మూసి, కలుషిత జలాలతో, పరిశ్రమలతో, పరిశ్రమల రసాయనాల కాలుష్య ప్రాంతంగా మారడంతో పుట్టిన శిశువు నుండి అనేక వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు అనేక గ్రామాలలో ఫ్లోరైడ్ తో జీవచ్ఛవాలుగా బతికి ఉన్న శవాలుగా మారారని అన్నారు. సాగు, త్రాగు నీరుకై ప్రాజెక్టులు నిర్మించి ఈ ప్రాంతం సస్యశ్యామలం కోసం మూడు దశలుగా సీపీఐ పాదయాత్ర నిర్వహించి అప్పటి ముఖ్యమంత్రి కి కనువిప్పు కలిగేలా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఉద్యమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఈ నెల 19న చౌటుప్పల్ పట్టణానికి విచ్చేస్తున్న బస్సు జాత బహిరంగ సభను విజయవంతం చేయాలని శేఖర్ రెడ్డి కోరారు. డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభ లో 45 దేశాల ప్రతినిధులు పాల్గొంటారని, భవిష్యత్తులో వామపక్ష ఐక్యత ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, పిల్లి శంకర్, కొండూరు విప్లవ్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు,రండి నరసింహా, నీళ్ల బిక్షపతి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

